జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
శుక్రవారం 13, మార్చి, 2026 11 పేజీలు

## పదవ వార్డులో,సీసీ రోడ్డు నిర్మాణ
# పనులకు శ్రీకారం



మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

వేములవాడ ,మార్చి,12 : ప్రజాజ్యోతి : వేములవాడ మున్సిపల్ పరిధిలోని, పదవ వార్డు లో... సీసీ రోడ్డు నిర్మాణ పనులకు పట్టణ అభివృద్ధిలో భాగంగా, గురువారం రోజున శ్రీకారం చుట్టారు. మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, కమిషనర్ సంపత్ కుమార్, వైస్ చైర్మన్ నరాల శేఖర్‌లు కౌన్సిలర్లు మరియు ముస్లిం పెద్దలతో కలిసి,శాస్త్రోక్తంగా భూమిపూజ నిర్వహించారు.




## మారుమూల మంథనిలో
# విద్యా విప్లవం కొనసాగాలి









- ఐటీ,పరిశ్రమలు మరియు వాణిజ్యం, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు
- వైఎస్ఆర్ చొరవతో 16 ఏళ్ల క్రితం మంథనిలో జేఎన్టీయూ స్థాపన
- "మారుమూలలో కాలేజీ నడవదు" అన్న విమర్శలకు జేఎన్టీయూ మంథని సమాధానం
- జేఎన్టీయూ మంథని కళాశాలలో నూతన ఆడిటోరియం ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు
- టీసీఎస్‌లో ఉద్యోగాలకు ఎంపికైన 100 మంది విద్యార్థులకు నియామక పత్రాలు
- ఏఐ, డేటా అనలిటిక్స్ వంటి ఆధునిక సాంకేతిక విద్యపై దృష్టి పెట్టాలని విద్యార్థులకు సూచన



రామగిరి, మార్చి 12 (ప్రజాజ్యోతి) : మారుమూల ప్రాంతాల్లోని విద్యార్థులకు ఉన్నత సాంకేతిక విద్య అందించాలనే లక్ష్యంతో స్థాపించబడిన జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల మంథని ఈరోజు వేలాది మంది యువతకు ఆశాకిరణంగా నిలుస్తోందని తెలంగాణ ఐటీ,పరిశ్రమలు మరియు వాణిజ్యం, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పేర్కొన్నారు. కళాశాల బ్లాక్--2లో నూతనంగా నిర్మించిన ఆధునిక ఆడిటోరియంను బుధవారం రాత్రి వేదమంత్రోచ్చారణల నడుమ మంత్రి ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన కళాశాల వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.



## నేరెళ్ల పీహెచ్ సీ ఆకస్మిక చేసిన
# తనిఖీ కలెక్టర్ గరిమ అగ్రవాల్

తంగళ్ళపల్లి మార్చి 12 (ప్రజా జ్యోతి) : ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే వారికి ప్రభుత్వ వైద్య సేవలపై వివరించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. తంగళ్ళపల్లి మండలం నేరెళ్ల పీహెచ్ సీని కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా వైద్యులు,సిబ్బంది హాజరు రిజిస్టర్,రక్త పరీక్షలు చేసే ల్యాబ్,మందుల గది,ఇతర గదులు,ఆవరణ పరిశీలించారు. వ్యాక్సిన్లు, మందుల నిలువపై ఆరా తీశారు. రోజు ఆసుపత్రికి ఎందరు రోగులు వస్తున్నారని, ఎందరు గర్భిణులు వైద్య సేవలు పొందుతున్నారని ఆరా తీశారు.

- విద్యార్థుల భోజన ఏర్పాట్లపై సమీక్ష
- 10వ తరగతి విద్యార్థినులతో సమావేశం
- విద్యార్థులు కష్టపడి చదవాలి : సర్పంచ్ చిందం మహేష్



## పన్నూర్ కేజీబీవీ పాఠశాల ఆకస్మికంగా
## తనిఖీ చేసిన ఎంపిడిఓ శైలజారాణి

రామగిరి, మార్చి 12 (ప్రజాజ్యోతి) : పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని పన్నూర్ గ్రామంలో గల కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (KGBV) పాఠశాలను రామగిరి ఎంపీడీవో బద్రి శైలజారాణి స్థానిక సర్పంచ్ చిందం మహేష్ తో కలిసి గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థినులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. విద్యార్థులకు ఏమి వండుతున్నారో కుక్‌ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యంగా ఉండాలని, శుభ్రతతో వండాలని, పోషకాహారం అందేలా జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. అనంతరం 10వ తరగతి చదువుతున్న విద్యార్థినులతో ఎంపీడీవో ప్రత్యేకంగా సమావేశమై మాట్లాడారు. ప్రస్తుతం జరుగుతున్న పరీక్షల సిద్ధతపై వారితో చర్చించి, వారు ఎలా చదువుకుంటున్నారు, ఏ విషయాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అనే అంశాలను తెలుసుకున్నారు. రాబోయే బోర్డు పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించేందుకు క్రమబద్ధంగా చదువుకోవాలన్నారు.

# పదవ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం







మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ.. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవ, నిధుల మంజూరుతోనే ఈ అభివృద్ధి పనులు సాధ్యమవుతున్నాయని తెలిపారు. పట్టణాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు నూతన పాలకవర్గం అంకితభావంతో పనిచేస్తుందని, ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రథమ ప్రాధాన్యమని ఆయన స్పష్టం చేశారు. అనంతరం, వార్డులో అభివృద్ధి పనులు చేపట్టినందుకు గాను, ముస్లిం పెద్దలు మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ మరియు కమిషనర్‌లను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పురపాలక అధికారులు మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# నేరెళ్ల పీహెచ్ సీ ఆకస్మిక చేసిన తనిఖీ కలెక్టర్ గరిమ అగ్రవాల్

మొదటి పేజీ తరువాయి

రోగులతో మాట్లాడారు. వైద్య సేవలపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. వైద్యులు, సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వ వైద్య సేవలపై అందరికీ అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రతపై వివరించాలని తెలిపారు. గర్భిణులకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ఎండాకాలం నేపథ్యంలో ప్రజలకు జాగ్రత్తలు తెలుపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి ఆర్చరీ పోటీలకు సెయింట్ జార్జ్ విద్యార్థిని ఎంపిక

కరీంనగర్ టౌన్, మార్చి 12( ప్రజాజ్యోతి ) : స్థానిక సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల కు చెందిన 6వ తరగతి విద్యార్థిని ఎన్. విన్మయి విలువిద్య (ఆర్చరీ)లో ప్రతిభ చాటుతూ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. ఇటీవల తెల్లాపూర్‌లోని ఏకలవ్య ఆర్చరీ అకాడమీలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఆర్చరీ పోటీల్లో విన్మయి అద్భుత ప్రదర్శన చేసి ఈ ఘనత సాధించింది. అండర్-10 విభాగంలో రాష్ట్రవ్యాప్తంగా పాల్గొన్న క్రీడాకారులతో పోటీపడిన విన్మయి తన లక్ష్య ఛేదన నైపుణ్యంతో అందరినీ ఆకట్టుకుంది. ఈ విజయంతో త్వరలో జరగనున్న జాతీయ స్థాయి ఆర్చరీ పోటీల్లో తెలంగాణ రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించనుంది.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డా. పి. ఫాతిమా రెడ్డి విన్మయిని ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఎదిగి ఇప్పుడు జాతీయ స్థాయికి ఎంపిక కావడం విన్మయి పట్టుదల, కృషికి నిదర్శనమని తెలిపారు. జాతీయ స్థాయిలో కూడా విజయం సాధించి జిల్లాకు, రాష్ట్రానికి, పాఠశాలకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు.




# పన్నూర్ కేజీబీవీ పాఠశాల ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపిడిఓ శైలజారాణి

మొదటి పేజీ తరువాయి

కష్టపడి చదివితే తప్పకుండా మంచి ఫలితాలు వస్తాయని, ఈసారి పాఠశాల నుంచి 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని విద్యార్థినులను ప్రోత్సహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలకు అన్ని సౌకర్యాలు అందేలా గ్రామపంచాయతీ తరపున పూర్తి సహకారం అందిస్తామని, విద్యార్థులు చదువులో విజయాలు సాధించాలని పన్నూర్ గ్రామ సర్పంచ్ చిందం మహేష్ అన్నారు. అలాగే విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని మంచి ఫలితాలు సాధించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు కూడా పిల్లల చదువుపై శ్రద్ధ చూపించి వారిని ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పన్నూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రేమలతతో పాటు, వార్డు సభ్యులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మారుమూల మంథనిలో విద్యా విప్లవం కొనసాగాలి

మొదటి పేజీ తరువాయి

**వైఎస్ఆర్ చొరవతో స్థాపన -- 16 ఏళ్ల ప్రయాణం :**

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సరిగ్గా 16 సంవత్సరాల క్రితం ఈ ప్రాంతంలోని విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్య అందించాలనే ఉద్దేశంతో అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిని కోరగా మంథనిలో జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల మంజూరు అయిన విషయాన్ని గుర్తు చేశారు. తన తండ్రి శ్రీపాదరావు గారి ఆశయ సాధనలో తొలి అడుగుగా ఈ కళాశాల ఏర్పడిందని తెలిపారు. ఈ కళాశాల ఏర్పాటుతో గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన అనేక మంది విద్యార్థులకు ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలలో చదివే అవకాశం లభించిందన్నారు.

**"ఇక్కడ కాలేజీ నడవదు" అన్న విమర్శలకు నేటి విజయాలే సమాధానం :**

మంథని వంటి మారుమూల ప్రాంతంలో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేస్తే అది సరిగా నడవదని అప్పట్లో అనేక మంది విమర్శించారని మంత్రి శ్రీధర్ బాబు గుర్తు చేశారు. అయినప్పటికీ ఒకే లక్ష్యం, ఒకే సంకల్పంతో ముందుకు సాగామని తెలిపారు. ఈ ప్రాంతంలోని విద్యార్థులు కూడా ఐఐటీలు, ట్రిపుల్ ఐటీలు, బిట్స్ పిలానీ వంటి ప్రముఖ విద్యాసంస్థల విద్యార్థులతో సమానంగా ఎదగాలనే ఆలోచనతో ఈ కళాశాలను స్థాపించామని చెప్పారు. కాలక్రమేణా వేలాది మంది విద్యార్థులు ఇక్కడ ఇంజనీరింగ్ చదివి దేశవ్యాప్తంగా ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగాలు పొందడం ఆ విమర్శలకు సమాధానంగా నిలిచిందన్నారు.

**సింగరేణి సహకారం -- కళాశాల అభివృద్ధికి బలం :**

కళాశాల స్థాపనలో సింగరేణి సంస్థ కీలక పాత్ర పోషించిందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. కళాశాల కోసం భూమిని అందించడం, ప్రారంభ నిధులు సమకూర్చడం ద్వారా సింగరేణి యాజమాన్యం ఈ విద్యాసంస్థ అభివృద్ధికి పెద్దపీట వేసిందని అన్నారు. ఈ సహకారం వల్లే మంథని ప్రాంతం విద్యా రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందిందని పేర్కొన్నారు.

**నూతన ఆడిటోరియం ప్రారంభం -- ఆధునిక వసతులకు నాంది :**

14 ఏళ్ల తర్వాత ఈ కళాశాలకు విచ్చేసిన మంత్రి శ్రీధర్ బాబును జేఎన్టీయూ హైదరాబాద్ వైస్ చాన్సలర్ టి.కిషన్‌కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ కె.వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ బి.విష్ణువర్ధన్ పూలమొక్కలు అందించి సాదరంగా ఆహ్వానించారు. పురోహితులు పూర్ణకుంభ స్వాగతంతో మంత్రిని స్వాగతించగా సరస్వతి మాత విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రిన్సిపాల్ చాంబర్‌లో యూనివర్సిటీ అధికారులతో సమావేశమై కళాశాల అభివృద్ధిపై మంత్రి చర్చించారు. అనంతరం జేఎన్టీయూ మంథని కళాశాల బ్లాక్--2లో నూతనంగా నిర్మించిన ఆధునిక ఆడిటోరియంను మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు.

**విద్యార్థులకు ఉద్యోగావకాశాలు -- 100 మందికి నియామక పత్రాల పంపిణీ :**

టీసీఎస్‌తో కుదిరిన ఒప్పందం ప్రకారం మొదటి బ్యాచ్‌లో ఉద్యోగాలకు ఎంపికైన 100 మంది విద్యార్థులకు మంత్రి నియామక పత్రాలు అందజేశారు. అలాగే అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు మెడల్స్ ప్రదానం చేశారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.

**జేఎన్టీయూ మంథని విద్యార్థుల విజయాలు :**

ఈ కళాశాలలో చదివిన అనేక మంది విద్యార్థులు దేశవ్యాప్తంగా ప్రముఖ మల్టీనేషనల్ కంపెనీల్లో ఉద్యోగాలు పొందారని మంత్రి పేర్కొన్నారు. ఇటీవల ఇదే కళాశాలలో కంప్యూటర్ సైన్స్ చదివిన గూడెల్లి సృజన మొదట డీఎస్పీగా ఎంపికై, తరువాత ఐఏఎస్ ర్యాంక్ సాధించడం కళాశాలకు గర్వకారణమని తెలిపారు. ఇలాంటి విజయాలు ఈ కళాశాల ప్రతిష్ఠను మరింత పెంచుతున్నాయని అన్నారు.

**భవిష్యత్తు టెక్నాలజీలపై దృష్టి పెట్టాలి :**

ప్రపంచం వేగంగా మారుతున్న నేపథ్యంలో కృత్రిమ మేధస్సు (ఏఐ), డేటా అనలిటిక్స్, సైబర్ సెక్యూరిటీ, మెషిన్ లెర్నింగ్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాల్లో విద్యార్థులు నైపుణ్యం పెంపొందించుకోవాలని మంత్రి సూచించారు. కళాశాలలో చదువుతున్న 1500 మంది విద్యార్థులు ఈ కొత్త సాంకేతిక పరిజ్ఞానాలను నేర్చుకొని భవిష్యత్తుకు సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు.

**స్కిల్ డెవలప్‌మెంట్‌కు ప్రభుత్వం ప్రాధాన్యం :**

ప్రస్తుత కాలంలో సర్టిఫికెట్ ఆధారిత విద్య కంటే జ్ఞానం మరియు నైపుణ్యాల ఆధారిత విద్యకు ఎక్కువ ప్రాధాన్యం ఉందని మంత్రి తెలిపారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ డెవలప్‌మెంట్‌పై ప్రత్యేక దృష్టి పెట్టి యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ వంటి కార్యక్రమాలను ప్రారంభించిందన్నారు. అధ్యాపకులకు కార్పొరేట్ సంస్థల్లో శిక్షణ ఇచ్చి, విద్యార్థులకు కూడా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలపై అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపడతామని చెప్పారు.

**మంథని విద్యా కేంద్రంగా ఎదగాలి :**

మంథని ప్రాంత అభివృద్ధిలో విద్యాసంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయని మంత్రి పేర్కొన్నారు. జేఎన్టీయూ కళాశాల, పాలిటెక్నిక్, ఉద్యనవన పాలిటెక్నిక్ కళాశాల, డిగ్రీ కాలేజీలు, జూనియర్ కాలేజీలు వంటి అనేక విద్యాసంస్థలను ఏర్పాటు చేసి ఈ ప్రాంతాన్ని విద్యా కేంద్రంగా తీర్చిదిద్దామని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విద్యాసంస్థలను తీసుకురావడానికి ప్రయత్నాలు కొనసాగుతాయని చెప్పారు.

**కృషితోనే అసాధ్యం సుసాధ్యమవుతుంది :**

విద్యార్థులు పెద్ద లక్ష్యాలను పెట్టుకొని కష్టపడి పనిచేయాలని మంత్రి సూచించారు. "అసాధ్యం" అనే పదాన్ని జీవితంలో నుంచి తొలగించి కృషి చేస్తే ఏదైనా సాధ్యమేనని ఆయన చెప్పారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లలను చదివిస్తున్నారని, వారి ఆశలను నెరవేర్చేలా ముందుకు సాగాలని సూచించారు. నైతిక విలువలతో ఎదిగి కుటుంబానికి, విద్యాసంస్థకు, రాష్ట్రానికి గౌరవం తీసుకురావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. చివరగా కళాశాలలో కష్టపడి పనిచేస్తున్న అధ్యాపకులకు మంత్రి అభినందనలు తెలిపారు. ముఖ్యంగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరుస్తూ జేఎన్టీయూకి పేరు తీసుకొస్తున్న త్రిడి చిత్రకారుడు శివ రామకృష్ణను ప్రత్యేకంగా అభినందించారు. నాల్గవ సంవత్సరం పూర్తి చేసుకొని బయటకు వెళ్లే విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ, మిగిలిన విద్యార్థులు ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకొని గొప్ప విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



# పరిసరాల పరిశుభ్రతకు సహకరించండి : సర్పంచ్ చిందం మహేష్

**రామగిరి, మార్చి 12 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం పన్నూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో వ్యాపారస్తులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ చిందం మహేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సెంటినరీ కాలనీకి చెందిన మాంసం విక్రయదారులు, ఇతర దుకాణదారులు పాల్గొన్నారు. సమావేశానికి రామగిరి ఎంపీడీవో బద్రి శైలజరాణి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ రాజ్‌కుమార్ హాజరై ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై వ్యాపారస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామంలో పరిశుభ్రతను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ముఖ్యంగా షాప్ కాంప్లెక్స్ రోడ్డు వెంబడి ఉన్న వ్యాపారులు తమ దుకాణాల ముందు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఎవరు చెత్తను రోడ్డు బయట వేస్తే వారిపై కఠిన చర్యలు తీ సు క్ ం టా వు ని హెచ్చరించారు. చెత్తను నిర్లక్ష్యంగా పారబోసే వారిపై రూ.500 నుంచి రూ.1000 వరకు జరిమానా విధిస్తామని స్పష్టం చేశారు. గ్రామ అభివృద్ధి, ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలకు వ్యాపాం స్తులు సహకరి ంచాలని కోరారు. సమావేశంలో స్థానిక వ్యాపారులు తమ సమస్యలను కూడా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం కోరారు. అధికారులు స్పందిస్తూ గ్రామంలో శుభ్రత, సదుపాయాల మెరుగుదలకు గ్రామపంచాయతీతో కలిసి సమగ్ర చర్యలు చేపడతామని తెలిపారు. గ్రామం పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, స్థానిక నాయకులు, వ్యాపారులు పాల్గొన్నారు.



# పన్నూర్ కేజీబీవీ పాఠశాల ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపిడిఓ శైలజారాణి

**- విద్యార్థుల భోజన ఏర్పాట్లపై సమీక్ష**

**- 10వ తరగతి విద్యార్థినులతో సమావేశం**

**- విద్యార్థులు కష్టపడి చదవాలి : సర్పంచ్ చిందం మహేష్**

రామగిరి, మార్చి 12 (ప్రజాజ్యోతి) :

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని పన్నూర్ గ్రామంలో గల కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (ఖ+దీఎ) పాఠశాలను రామగిరి ఎంపీడీవో బద్రి శైలజరాణి స్థానిక సర్పంచ్ చిందం మహేష్ తొ కలిసి గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థినులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. విద్యార్థులకు ఏమి వండుతున్నారో కుక్‌ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యంగా ఉండాలని, శుభ్రతతో వండాలని, పోషకాహారం అందేలా జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. అనంతరం 10వ తరగతి చదువుతున్న విద్యార్థినులతో ఎంపీడీవో ప్రత్యేకంగా సమావేశమై మాట్లాడారు. ప్రస్తుతం జరుగుతున్న పరీక్షల సిద్ధతపై వారితో చర్చించి, వారు ఎలా చదువుకుంటున్నారు, ఏ విషయాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అనే అంశాలను తెలుసుకున్నారు. రాబోయే బోర్డు పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించేందుకు క్రమబద్ధంగా చదువుకోవాలన్నారు. కష్టపడి చదివితే తప్పకుండా మంచి ఫలితాలు వస్తాయని, ఈసారి పాఠశాల నుంచి 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని విద్యార్థినులను ప్రోత్సహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలకు అన్ని సౌకర్యాలు అందేలా గ్రామపంచాయతీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని, విద్యార్థులు చదువులో విజయాలు సాధించాలని పన్నూర్ గ్రామ సర్పంచ్ చిందం మహేష్ అన్నారు. అలాగే విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని మంచి ఫలితాలు సాధించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు కూడా పిల్లల చదువుపై శ్రద్ధ చూపించి వారిని ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పన్నూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రేమలతతో పాటు, వార్డు సభ్యులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బీసీ సాధికారిక సంగం స్టేట్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మెంగని మనోహర్ నియామకం

**ముస్తాబాద్, మార్చి 12 ( ప్రజా జ్యోతి):** బీసీ సాధికారిక సంగం స్టేట్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మెంగని మనోహర్‌ను నియమించినట్లు బీసీ సాధికారిక సంగం రాష్ట్ర అధ్యక్షుడు డా. కొండా దేవయ్య తెలిపారు. ఈ నియామకాన్ని ఉత్తర తెలంగాణ జిల్లాల అధ్యక్షుడు పొలాస నరేందర్ ఆధ్వర్యంలో ప్రకటించారు.

ఈ సందర్భంగా స్టేట్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మెంగని మనోహర్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఇంత పెద్ద బాధ్యత అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు డా. కొండా దేవయ్య కి, ఉత్తర తెలంగాణ జిల్లాల అధ్యక్షుడు పొలాస నరేందర్ కి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీ కులాలను ఏకం చేస్తూ బీసీ హక్కుల సాధనకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ను వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఒకవేళ ప్రభుత్వం బీసీలకు హామీ ఇచ్చినట్లుగా 42 శాతం రిజర్వేషన్ అమలు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

రాష్ట్రంలో ఉన్న సుమారు 136 బీసీ కులాల ప్రజలను ఏకం చేస్తూ బీసీల అభ్యున్నతి, హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలను కలుపుకొని రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం నిర్వహిస్తామని చెప్పారు.

42 శాతం రిజర్వేషన్ అమలు చేసిన తర్వాతనే ఎన్నికలకు వెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. లేనిపక్షంలో బీసీ బిడ్డలను ఏకం చేసి రాష్ట్రవ్యాప్త ఆందోళనకు సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు.



# రామయ్యపల్లి అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం



**ధర్మారం,మార్చి12 (ప్రజాజ్యోతి న్యూస్):** మండలంలోని రామయ్యపల్లె గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో గురువారం చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామ సర్పంచ్ మూల మంగ మల్లేశం చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మూల మంగ మల్లేశం మాట్లాడుతూ, మూడు సంవత్సరాలు పైబడిన పిల్లలను తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రాలకు పంపాలని గ్రామ ప్రజలను కోరారు.చిన్నప్పటి నుంచే విద్యాభ్యాసం ప్రారంభమైతే పిల్లల భవిష్యత్తు బాగుంటుందని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ కొమ్మ పుష్పలత,ఆశా వర్కర్ మార్క తిరుమలతో పాటు గ్రామ మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

# బదనకల్ గ్రామంలో జాతీయ ఉచిత గాలికుంటూ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం

**ముస్తాబాద్, మార్చ్ 12( ప్రజా జ్యోతి ):**
బదనకల్ గ్రామంలో జాతీయ ఉచిత గాలికుంటూ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిగురు నరేష్ పాల్గొని కార్యక్రమాన్ని పరిశీలించారు. మండల పశు వైద్య అధికారి డాక్టర్ నిఖిల ఆధ్వర్యంలో పశువులకు టీకాలు వేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సౌమ్య, సురేష్ గౌడ్ మరియు పశు వైద్య శాఖ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామంలోని పశుపాలకులు తమ పశువులకు టీకాలు వేయించుకొని ఈ కార్యక్రమానికి సహకరించారు.

# నేడు ప్రపంచ మూత్రపిండాల దినోత్సవం.

**వేములవాడ మార్చ్ 12 ప్రజా జ్యోతి.** మూత్రపిండాల, వ్యాధులు,రాకుండా, ఉండాలంటేచక్కని వ్యాయామంఆహారపుఅలవాట్లే,మంచిమార్గం.. నీరుఎక్కువతీసుకోవడమేనివారణమార్గం.మానవునిశరీరంలో,ముఖ్యమైన,,ఒక్కభాగము. మూత్రపిండములుఇవిమానవుని యొక్కరక్తమునువడగట్టి,శ భ్రపరిచి,గుండెకు,పంపును .మానవుడుప్రస్తుతపరిస్థితులలోఆహారపు అలవాట్లు, జంక్ ఫుడ్,ఆల్కహాల్ మద్యపానము,ధూమపానము,సరి గానీరుత్రాగకపోవడంవల్ల, శరీరంలో, నీటిశాతంతగ్గి,మూత్రంబయటకు సరిగా వెళ్లకకిడ్నీస్టోన్స్, తయారై మానవులకుఇబ్బందికర పరిస్థితులువస్తాయి.
రోజుకు,మూడు,నుండి,నాలుగులీటర్లు,నీరుత్రాగుటవల్లమానవుని,మూత్రవిసర్జనసక్రమంగా,ఉంటుంది.రాళ్లుఅయ్యేఅవకాశంతక్కువగాఉంటుంది. ఉప్పుఎక్కువవాడడంవల్లచ క్కెరఎక్కువవాడడంవల్ల,రక్తపోటువ్యాధి ,షుగర్వ్యాధి,వల్ల(కిడ్నీలు)మూత్ర పిండాలుపాడయ్యేఅవకాశం ఉంటుంది.సరిఅయి నవ్యాయా మము,మ రియునీరుత ాగడంవల్ల,సక్రమమైనభోజనంచేయడంవల్ల, కిడ్నీలమ ూత్రపిండాలని కాపాడుకోవచ్చు

# పదో తరగతి .పరీక్ష కేంద్రాలు ఏర్పాట్లు పూర్తి.

**మండల విద్యాధికారి. సిరిమల్ల మహేష్.**

కాల్వ శ్రీరాంపూర్ మార్చి 12 (ప్రజా జ్యోతి)
కాల్వ శ్రీరాంపూర్ మండలంలో. వివిధ గ్రామాల్లో గల పాఠశాలల్లో .పదో తరగతి చదువుకున్న విద్యార్థులకు .ఈనెల 14 నుండి .ఏప్రిల్ 13 వరకు మండల కేంద్రంలోని హైస్కూల్లో. కూనారం. గ్రామ హైస్కూల్లో .పరీక్ష కేంద్రాలు ఏర్పాటు . చేసినట్లు. మండల విద్యాధికారి. సిరిమల్ల మహేష్ .తెలిపారు. శ్రీరాంపూర్ మండల కేంద్రంలో గల హైస్కూల్లో. 150 మంది విద్యార్థులు .కూనారం. హైస్కూల్లో .50 మంది మొత్తం 205 మంది విద్యార్థులు.పరీక్షలు రాయనున్నట్లు .ఆయన వివరించారు.

## మండల స్థాయి స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక పోటీలు

**చొప్పదండి, మార్చి 12 (ప్రజా జ్యోతి):**
చొప్పదండి జడ్పిహెచ్ఎస్ (బాలురు) లో శుక్రవారం మండల స్థాయి స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి పి.మోహన్ తెలిపారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో మూడో తరగతి చదువుతూ 1.9.2017 నుండి31.8.2018 మధ్యలో జన్మించి ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు మాత్రమే మండల స్థాయి స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక పోటీలకు అర్హులని పేర్కొన్నారు. మండల స్థాయిలో ఎంపికైన క్రీడాకారులను జిల్లా స్థాయి స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్ కు పంపనున్నట్లు వివరించారు.

## ఎల్లంపల్లి నీటి విడుదల/హర్షం వ్యక్తం చేసిన రైతులు కాంగ్రెస్ నాయకులు

**వేములవాడ,మార్చ్,12:( పజాజ్యోతి.వేములవాడ** నియోజకవర్గం శ్రీపాదఎల్లంపల్లినీరుచేరుకోవడంతోపంప్,హౌజ్,వద్ద, కాంగ్రెస్,నాయకులుమరియ ్రరైతులుసంబరాలునిర్వహించిపూలతోగోదావరిజలాలకు,స్వాగతంపలికారు.సర్పంచ్,గండి.నారాయణ,మార్కెట్కమిటీ,ఛైర్మన్,చెలుకల.తిరుపతి,గోదావరి,జలాలకు,కొబ్బరికాయకొట్టిపూజలునిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.రైతులు తమను క్షమించాలని సాంకేతిక లోపం వల్ల నీరు కొంచెం ఆలస్యంగా రావడం జరిగిందని అన్నారు.ఫిబ్రవరి నెలలోనే రైతుల పంట పొలాలకు నీరు అందించాలని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఎంతగానో కృషి చేశారని కానీ పంప్ హౌజ్ మరమ్మతులు సాంకేతిక లోపం వల్ల ఆలస్యం అయిందని గుర్తు చేశారు.ఇట్టి విషయం తెలియకుండా కొందరు ప్రతిపక్ష నాయకులు రైతులను రెచ్చగొడుతూ రాజకీయం చేయాలని చూశారని అన్నారు.

రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.దివంగత మాజీ ముఖ్యమంత్రి వైస్సార్ ముందుచూపుతో రుద్రంగి కి ఎల్లంపల్లి నీళ్లు వస్తున్నాయని గుర్తు చేశారు.వ్యవసాయ పొలాలకు ఎల్లంపల్లి నీరు విడుదల చేయాలని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వెంటనే ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి ఎల్లంపల్లి నీటిని విడుదల చెపిచ్చి పొలాలకు నిరందించాడం జరుగుతుందని అన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ కు రైతుల తరపున కృతజ్ఞతలు తెలిపారు..

## పేద కుటుంబానికి తోడుగా నిలిచిన దాతృత్వం



### -- వసంత వివాహానికి రూ.5,000 సహాయం

**ముస్తాబాద్, మార్చి 12 ( ప్రజా జ్యోతి ):**
బంధనకల్ గ్రామానికి చెందిన చిగురు ప్రభావతి -- వెంకటి కుమార్తె వసంత వివాహానికి గూడెం వాస్తవ్యులు మాధవి వెంకటేశ్వరరావు రూ.5,000 ఆర్థిక సహాయం అందజేశారు.

ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రావు , గ్రామ సర్పంచ్ చిగురు నరేష్ , మాజీ ఉప సర్పంచ్ కస్తూరి కార్తీక్ రెడ్డి , గడ్డం సురేష్ , విద్యాసాగర్ రావు పాల్గొన్నారు.అవసర సమయంలో ముందుకు వచ్చి సహాయం చేసిన మాధవి వెంకటేశ్వరరావు దాతృత్వాన్ని గ్రామ ప్రజలు అభినందించారు.

## ఎఫ్‌పీఓ సభ్యత్వం కోసం రైతులకు పిలుపు

**వీణవంక, మార్చ్ 12 ( ప్రజాజ్యోతి )**
వీణ వంక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని రైతులు ఎఫ్‌పీఓ (ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్)లో సభ్యత్వం పొందాలని సంఘం కార్యదర్శి చందుపట్ల ప్రకాష్ రెడ్డి పిలుపునిచ్చారు.ఇప్పటికే రూ.300 చెల్లించి సొసైటీ సభ్యులుగా ఉన్న రైతులు రూ.2000 చెల్లించి ఎఫ్‌పీఓ సభ్యత్వం పొందవచ్చని ఆయన తెలిపారు. ఎఫ్‌పీఓలో సభ్యత్వం ఉన్న రైతులకు మాత్రమే ఎన్‌సీడీసీ ద్వారా ప్రతి సంవత్సరం రూ.2000 ఆర్థిక సహాయం అందుతుందని వెల్లడించారు.అందువల్ల అర్హులైన రైతులు రేపు సాయంత్రం లోపు సభ్యత్వం పొందాలని కార్యదర్శి కోరారు.




## 108 పుణ్య దంపతులచే శ్రీ ఆంజనేయస్వామి మాహా యాగం నిర్వహించినారు

**రామగుండం ప్రజాజ్యోతి మార్చి 12**
రామగుండం రైల్వేస్టేషన్ ఏరియాలోని శ్రీషిర్డి సాయిబాబా మందిరం 30వ వార్షికోత్సవంలో నిర్వహించిన లోకకళ్యాణార్ధం శ్రీ ఆంజనేయస్వామి మహా యాగం. కన్నులపండువగా జరిగింది. బ్రహ్మర్షి గట్టు నరహరి శర్మావధాని ఆధ్వర్యంలో కుమారులు శ్రీ గట్టు వెంకటేశ్వర శర్మ, గట్టు ఆగస్త్య శర్మ లతో పాటు కాకినాడ కు చెందిన మాడుగుల పవన్ శర్మ, చంద్రశేఖర్ శాస్త్రి వేదపండితులతో " శ్రీ ఆంజనేయస్వామి మహాయాగం" నిర్వహించారు. అనంతరం అన్నదానం కార్యక్రమం జరిగింది. సాయి మందిర ఛైర్మన్, మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్ మాట్లాడుతు" కలియుగదైవం శ్రీసాయినాథుని ఆశీస్సులతో ఈ వార్షికోత్సవంలో, లోకకళ్యాణార్ధం, మన ప్రాంత అభివృద్ధికి, ప్రజల సంక్షేమంకోసం, 108 పుణ్యదంపతులచే " శ్రీ ఆంజనేయస్వామి యాగం"లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, విజయవంతం చేశారని, స్థానిక ఎమ్మెల్యే శ్రీ మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, మనాలి ఠాకూర్ ప్రత్యేక సహాయ సహకారాలు అందించారని, రామగుండం సంక్షేమ, అభివృద్ధి కోసం నిర్మించతలపెట్టిన శ్రీ ఆంజనేయస్వామి భారీ విగ్రహ ప్రతిష్ట ఘనంగా విజయవంతం కావాలని ప్రత్యేక పూజలు చేయడమైనదని, ప్రతి సంవత్సరం కూడా సాయినాథని సన్నిధిలో నిర్విఘ్నంగా, నిరాటంకంగా యాగం నిర్వహించడం గొప్ప అదృష్టం మాహా యాగం విజయంవంతంకు సహకరించిన భక్తులకు, దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు కార్యక్రమంలో ఏబీసీ శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి కలవేని మల్లేషం, పూజారి రాంపెల్లి. శ్రీనివాస్ శర్మ, కె.సాంబయ్య, కె.కె.స్వామి, ఎస్.కోటి, గూడూరు లవన్ కుమార్. కె.జనార్ధన్, కె ఉదయ్, ఆర్టీసీ.చందు, డి.శ్రీలత, జి.విజయ, స్వరూప, ఎ.శోభ, జి.భాగ పాల్గొన్నారు.



## పారమిత హెరిటేజ్ పాఠశాలలో ప్రాజెక్ట్ బేస్డ్ లెర్నింగ్ ఎగ్జిబిషన్

**కరీంనగ ర్,మార్చి 12 (ప్రజాజ్యోతి )**
స్థానిక పద్మనగర్‌లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో గురువారం విద్యార్థుల ప్రతిభను ప్రతిబింబించేలా ప్రాజెక్ట్ బేస్డ్ లెర్నింగ్ (ాదీూ) ఎగ్జిబిషన్ ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు రూపొందించిన వివిధ ప్రాజెక్టులను ప్రదర్శించి పలువురి ప్రశంసలను అందుకున్నారు. ఈ కార్యక్రమాన్ని పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా. ఇనుగంటి ప్రసాదరావు జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు.



పారమిత విద్యాసంస్థలు నిర్మాణాత్మక, వ్యవస్థీకృత, వినూత్న కార్యక్రమాల అమలుకు ప్రసిద్ధి చెందాయని ఆయన తెలిపారు. ప్రాజెక్ట్ బేస్డ్ లెర్నింగ్ విధానంలో విద్యార్థులు ఒక సంవత్సరం పాటు తమకు నచ్చిన ప్రాజెక్టును ఎంచుకొని సేకరణ, విచారణ, సర్వే విధానాల ద్వారా విషయాన్ని అధ్యయనం చేస్తారని చెప్పారు. ఈ విధానం విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించి ప్రతిభను వెలికి తీసి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు.

గత దశాబ్దకాలంగా పారమితలో పీబీఎల్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రాజెక్ట్ ఆధారిత అభ్యాసంలో భాగంగా విద్యార్థులు తమ ఆసక్తులకు అనుగుణంగా ఉన్న ప్రతిభను, జ్ఞానాన్ని బయటకు తీసుకురావడానికి ఈ ప్రతిష్టాత్మక ఎగ్జిబిషన్ నిర్వహించామని తెలిపారు. ఈ ఎగ్జిబిషన్‌లో పారమిత విద్యాసంస్థల అన్ని శాఖల నుంచి మొత్తం 400 మంది విద్యార్థులతో 80 గ్రూపులు పాల్గొన్నారు. ఎస్.ఆర్.ఆర్ కళాశాలకు చెందిన అధ్యాపకులు తాహెర్ హుస్సేన్, టి. మహేష్, కె. సుధాకర్, ఎ. సోమనర్సయ్య, బి. అశోక్, బి. రాజు ప్రాజెక్టులను మూల్యాంకనం చేశారు. కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వినోదరావు, వి.యు.ఎం. ప్రసాద్, హనుమంతరావు,

## అగ్రవర్ణ పేదలకు 10 శాతం రిజర్వేషన్ కల్పించాలి

**కరీంనగర్ టౌన్, మార్చి 12 (ప్రజాజ్యోతి )**
అగ్రవర్ణాలకు చెందిన పేదలకు 10 శాతం రిజర్వేషన్ కల్పించాలని అగ్రవర్ణాల పేదల సమితి రాష్ట్ర అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్నిబుధవారం ఒక ప్రకటనలో కోరారు. దేశంలో అగ్రవర్ణాల జనాభా సుమారు 65 కోట్లకు పైగా ఉన్నప్పటికీ వారిలో దాదాపు 80 శాతం మంది పేదరికంలో జీవిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి అగ్రవర్ణాలకు చెందిన పేదలకు సరైన రిజర్వేషన్లు, ప్రభుత్వ ప్రయోజనాలు అందకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వారి సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా అగ్రవర్ణ పేదల కార్పొరేషన్ ఏర్పాటు చేసి, దానికి రాజ్యాంగ హోదా కల్పించాలని సూచించారు.అగ్రవర్ణ పేదల దుస్థితిని కేంద్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకుని వెంటనే కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని బైరెడ్డి కరుణాకర్ రెడ్డి కోరారు. దీంతో అగ్రవర్ణాలకు చెందిన పేదల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు.

## ఎనిమిదేళ్ల బాలుడికి అరుదైన దవడ క్యాన్సర్ నయం

### యశోద హాస్పిటల్స్ వైద్యుల అద్భుత చికిత్స

**కరీంనగర్ టౌన్, మార్చి 12( ప్రజాజ్యోతి )**

నగరంలోని సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ వైద్యులు ఎనిమిదేళ్ల బాలుడికి సోకిన అరుదైన దవడ క్యాన్సర్‌కు విజయవంతంగా చికిత్స అందించినట్లు సీనియర్ సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ కె. శ్రీకాంత్ తెలిపారు . గురువారం నగరంలోని యశోద హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత రెండు నెలలుగా తీవ్రమైన దవడ వాపు, నొప్పితో బాధపడుతున్న బాలుడిని పరీక్షించగా, దవడ ఎముక లోపల అత్యంత అరుదైన 'రాబ్డోమియోసార్కోమా' కణితి ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. 'రైట్ హెమీ-మ్యాండిబ్యులెక్టమీ' శస్త్రచికిత్స ద్వారా కణితిని తొలగించినట్లు పేర్కొన్నారు. అనంతరం ముఖ ఆకృతి దెబ్బతినకుండా 'ఫిబ్యులార్ గ్రాఫ్ట్' పద్ధతిలో దవడను పునర్నిర్మించామని. పిల్లల్లో ఇలాంటి క్యాన్సర్లు అరుదని, సకాలంలో గుర్తించి వివిధ విభాగాల నిపుణుల సమన్వయంతో చికిత్స అందించడం వల్ల బాలుడు కోలుకున్నాడని తెలిపారు. పిల్లల్లో దవడ వాపులు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరీక్షలు చేయించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ సత్యరెడ్డి, ఈఆర్ మేనేజర్ సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.



# కలుషిత నీటితో కార్మికుల ఆరోగ్యంపై ముప్పు

**- కార్మికుల సంక్షేమంపై పట్టింపు కనబరచని ఆర్జీ-3 యాజమాన్యం**

**- టిబీజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షులు నాగేల్లి సాంబయ్య**

**రామగిరి, మార్చి 12 (ప్రజాజ్యోతి) :** సింగరేణి ఆర్జీ–3 పరిధిలోని సెంటినరీ కాలనీలో క్వాటర్లలో నివసిస్తున్న కార్మిక కుటుంబాలు తీవ్రమైన తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నాయి. కాలనీవాసులకు సరఫరా అవుతున్న నీరు కలుషితమై ఉండటంతో కార్మికులు, వారి కుటుంబ సభ్యులు ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టిబీజికెఎస్) ఆర్జీ–3 ఌ ఏపీఏ ఉపాధ్యక్షులు నాగేల్లి సాంబయ్య ఆందోళన వ్యక్తం చేశారు. సెంటినరీ కాలనీలో నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కార్మికులకు కనీస అవసరమైన మంచినీటి సౌకర్యం కూడా అందించలేకపోవడం సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యాన్ని సూచిస్తుందని విమర్శించారు. ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్ట్(ఓసీపీలు) లోని నీటినే ఎలాంటి శుద్ధి చేయకుండా కాలనీవాసులకు సరఫరా చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఓసీపీలలో టన్నుల కొద్దీ ఉపయోగించే పేలుడు పదార్థాలు, భారీ యంత్రాలలో వినియోగించే ఆయిల్, గ్రీస్, అలాగే కాలుతున్న బొగ్గు నుండి వెలువడే బూడిద, వాయువులు నీటిలో కలవడం వల్ల ఆ నీరు తీ ్ర వ ం గా కలుషితమవుతోందని తెలిపారు. ఇలాంటి నీటిని తాగడం, వాడుకోవడం వల్ల చర్మవ్యాధులు, జీర్ణ సంబంధిత సమస్యలు, ఇతర అనారోగ్య సమస్యలు కార్మిక కుటుంబాలను వేధిస్తున్నాయని పేర్కొన్నారు. అదే నీటిని చాలా రోజుల పాటు నిల్వ ఉంచి కాలనీవాసులకు సరఫరా చేయడం పరిస్థితిని మరింత ప్రమాదకరంగా మారుస్తోందని సాంబయ్య అన్నారు. కార్మికుల ఆరోగ్యం, వారి కుటుంబాల సంక్షేమంపై సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించడం ఆందోళన కలిగించే విషయమని విమర్శించారు. సింగరేణి వంటి భారీ ప్రజా రంగ సంస్థలో పనిచేసే కార్మికులకు కనీసమైన తాగునీటి భద్రత కూడా కల్పించకపోవడం అసహనానికి గురి చేస్తోందన్నారు. సెంటినరీ కాలనీలో నివసిస్తున్న కార్మిక కుటుంబాల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి గోదావరి నీటిని సరఫరా చేయాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం తరుపున డిమాండ్ చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. సమస్యను త్వరగా పరిష్కరించకపోతే కార్మిక కుటుంబ సభ్యులతో కలిసి ఆర్జీ–3 జీఎం కార్యాలయం ముందు పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ జనరల్ సెక్రటరీ పింగిలి సంపత్ రెడ్డి, సెంట్రల్ కమిటీ నాయకులు దేవ శ్రీనివాస్, కేశవరావు, పాశం శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంతారావు, గట్టు శ్రీనివాస్, పిట్ సెక్రటరీలు గిటుకు శ్రీనివాస్, వేముల రవిశంకర్, వి.వి. గౌడ్, సైండ్ల సత్యనారాయణ, డివిజన్ నాయకులు అల్లం తిరుపతి, దాసరి మల్లేష్, సుద్దాల తిరుపతి, సందీప్ రెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# పిల్లల భద్రతపై అప్రమత్తత అవసరం

**డ్రగ్స్ వినియోగం యువత భవిష్యత్తుకు ముప్పు: పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి**

**అంతర్గాం మండలంలో పిల్లల భద్రత, డ్రగ్స్, సైబర్ నేరాలు, రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం ఏ.సి.పి మడత రమేష్**

**రామగుండం ప్రజాజ్యోతి మార్చి 12**
రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధిలోని అంతర్గాం పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో, అంతర్గాం మండల కేంద్రంలో "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం భాగంగా
గోదావరిఖని ఏసీపీ మడత. రమేష్ పర్యవేక్షణలో, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, అంతర్గాం ఎస్ఐ వెంకట్ ఆధ్వర్యంలో మండల ప్రజలను ఒకేచోట సమీకరించి పిల్లల భద్రత, డ్రగ్స్ నియంత్రణ, సైబర్ నేరాలు . అరైవ్ అలైవ్ కార్యక్రమం భాగంగా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి గారు, ఎస్.పి. నాయక్ బంజారా (ప్రవచనకర్త) హాజరయ్యారు.
ఈ సందర్భంగా డీసీపీ బి. రామ్ రెడ్డి . మాట్లాడుతూ, డ్రగ్స్, గంజాయి .వంటి మత్తు పదార్థాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నదని తెలిపారు. యువత చెడు స్నేహాలు . ప్రలోభాలకు లోనుకాకుండా తమ లక్ష్యాలపై దృష్టి పెట్టాలని సూచించారు.
ఒక్కసారి డ్రగ్స్‌కు బానిస అయితే ఆరోగ్యం, చదువు, కుటుంబ జీవితం తీవ్రంగా దెబ్బతింటాయని చెప్పారు. డ్రగ్స్ సమస్య కేవలం వ్యక్తిగత సమస్య మాత్రమే కాకుండా సమాజానికి కూడా ప్రమాదకరమని పేర్కొన్నారు. ఎవరైనా డ్రగ్స్ విక్రయం, వినియోగం చేస్తున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి అని పిలుపునిచ్చారు.
పిల్లల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని డీసీపీ తెలిపారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి, మంచి మార్గంలో ముందుకు సాగాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు గమనించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని చెప్పారు.



డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, లింకులు, ఓటీపీలు ఎవరితోనూ పంచుకోకూడదని హెచ్చరించారు.
అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలని డీసీపీ తెలిపారు. వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం, మితిమీరిన వేగంతో వాహనం నడపకపోవడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించకపోవడం వంటి నియమాలు పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ మడత. రమేష్, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, అంతర్గం ఎస్ ఐ వెంకట్, ఏం వి ఐ రామగుండం సంతోష్ రెడ్డి, అంతర్గం మండల సర్పంచ్ లు, దాదాపు 300 మంది స్థానిక ప్రజలు, యువత, విద్యార్థులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## దొరికిన సెల్ ఫోను పోలీసులకు అప్పగించిన యువకుడు....

**ఎల్లారెడ్డిపేట మార్చు 12( ప్రజా జ్యోతి )**ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన మస్కూరి వద్ద సీను పనిమీద రాజన్నపేటకు వెళు తుండగా దారిలో ఫోన్ పడిపోగా దుమల గ్రామం బ్రిడ్జి వద్ద మొగుళ్ళ మదుకు ఆ సెల్ఫ్ దొరకడం దానిని ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్లో అప్పగించగా పోలీసులు మస్కూరి శీనుకు ఆ సెల్ ఫోన్ అప్పగించారు ఈ సందర్భంగా మొగుళ్ళ మధును నిజాయితీని ఎస్ఐ రాహుల్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు



## రైతులకు బెంచీలు వితరణ....



**ఎల్లారెడ్డిపేట మార్చి 12 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లిలో జమ్మి చెట్టు వద్ద రైతులు కూర్చోవడానికి మాజీ ఉపసర్పంచ్ పెంజర్ల దేవయ్య ,స్వర్గీయ వంగల దేవా రెడ్డి పేరుపైన ,గ్రామ సర్పంచ్ కొండ రమేష్ కలిసి 5 బెంచీలు వితరణ చేసినట్టు గొల్లపల్లి గ్రామస్తులు తెలిపారు. వారికి గొల్లపల్లి రైతులు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎం.పీ .ఓ. గా. ఘనకోట శ్రీధర్ నియామకం.

**కాల్వ శ్రీరాంపూర్ మార్చి 12 (ప్రజా జ్యోతి)**



కాల్వ శ్రీరాంపూర్ మండల పరిషత్ ఎంపీ ఓ గా. మండల పరిషత్ సూపరెంటెంట్ గా విధులు నిర్వహిస్తున్న ఘనకోట శ్రీధర్ కు మండల పరిషత్.ఎం.పీ .ఓ .గా. అదనపు బాధ్యతలను. జిల్లా పాలనాధికారులు. అప్పగించారు. ఎంపీఓగా పనిచేసిన హరి మహమ్మద్దు జిల్లా కార్యాలయానికి .అటాచ్ చేసినట్టు. తెలిసింది.

## గ్రామాభివృద్ధి పురోగతి ప్రతి ఒక్కరి బాధ్యత

**సుల్తానాబాద్ మార్చి 12 (ప్రజా జ్యోతి)**
గ్రామాభివృద్ధి పురోగతికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అధికారులు పిలుపునిచ్చారు. జూలపల్లి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల వార్డు సభ్యుల కోసం నిర్వహించిన శిక్షణ తరగతుల కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వివిధ సంక్షేమ సేవలపై అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా ఎంపీడీఓ శ్రీమతి పద్మజ, అంగన్వాడీ సూపర్వైజర్ శ్రీమతి లక్ష్మి, పోషణ్ అభియాన్ కోఆర్డినేటర్ కె. అనిల్ కుమార్, జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త దయా అరుణ, జెండర్ స్పెషలిస్టు జె. సుచరిత, ఐసీపీఎస్ సోషల్ వర్కర్ శ్రీమతి వి. శ్యామలలు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీల నుంచి వృద్ధుల వరకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ సేవలు, వాటి వినియోగం గురించి వివరించారు.
అలాగే ఉన్నత విద్య ప్రాముఖ్యత, మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే నష్టాలు, అంగవైకల్యంతో బాధపడుతున్న విద్యార్థులకు కేడర్ పాఠశాలల ద్వారా ఉచిత విద్య అందిస్తున్న విషయాలను వివరించారు. టోల్ ఫ్రీ నంబర్లు 1098, 181, 155326, 14567, 15100, 112, 14446 సేవలను అవసరమైనప్పుడు వినియోగించుకోవాలని సూచించారు. బాలల రక్షణ, సంరక్షణ సేవలతో పాటు గ్రామాభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి పనిచేయాలని కోరారు.
ఈ కార్యక్రమంలో జూలపల్లి మండల ఎంపీఓ టి. శేషయ్య సూరి, అంగన్వాడీ టీచర్లు, కేడర్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు మోహన్ రెడ్డి, అంజద్ పాషా, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## పరీక్ష కేంద్రాలను పరిశీలించిన ఎంఈఓ ప్రభాకర్

**పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి**

**మండల విద్యాధికారి పి.ప్రభాకర్**




**ధర్మారం మార్చి12 (ప్రజా జ్యోతి న్యూస్):**పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండలంలో పదవ తరగతి పరీక్షలకు సంబంధించి పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తవుతున్నాయని మండల విద్యాధికారి ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ విద్యా సంవత్సరం ధర్మారం మండలం నుండి ప్రభుత్వ, ప్రైవేటు,గురుకుల,కేజీబీవీ,ఆదర్శ పాఠశాలల నుండి మొత్తం710 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని తెలిపారు. ఇందులో 319 బాలురు, 391 మంది బాలికలు పదో తరగతి పరీక్షకు హాజరు కాబోతున్నారని వీరికి గాను మండలంలో మొత్తం ఐదు పరీక్ష కేంద్రాలు( జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ధర్మారం, తెలంగాణ ఆదర్శ పాఠశాల ధర్మారం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నంది మేడారం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దొంగ తుర్తి, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మల్లాపూర్) ఏర్పాటు చేసినట్లు మండల విద్యాధికారి ప్రభాకర్ తెలిపారు.ఈ పరీక్షలు మార్చి 14,2026 నుండి ఏప్రిల్ 16, 2026 వరకు ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు నిర్వహించబడతాయని తెలిపారు.కావున విద్యార్థులు విధిగా 30 నిమిషాల ముందుగా అనగా తొమ్మిది గంటల వరకే పరీక్ష కేంద్రాలు చేరుకోవాలని తెలియజేశారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు పరీక్ష కేంద్రానికి సకాలంలో చేరుకోవడానికి తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.

## జిల్లా స్థాయిలో గుర్తింపు పొందిన బంధనకల్ సర్పంచ్

**-- మొదటి సమావేశంలోనే మెమొంటో అందుకున్న ఘనత**

**ముస్తాబాద్, మార్చి 12 ( ప్రజా జ్యోతి ):**

ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సర్పంచులు, కౌన్సిలర్లు, చైర్మన్లకు అవగాహన మరియు శిక్షణ కార్యక్రమం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో, జిల్లా అధికారుల సమక్షంలో నిర్వహించబడింది.

ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా సర్పంచులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొనే అవకాశం నాకు లభించింది. ఆ కార్యక్రమంలో జిల్లా అధికారుల చేతుల మీదుగా జిల్లా సర్పంచులందరిలో నేను ఒక్కడినే మెమొంటో అందుకోవడం చాలా ఆనందంగా, గర్వంగా అనిపించింది.

అక్కడున్న జిల్లా సర్పంచులు అందరూ కరతాళ ధ్వనులతో అభినందించడం ఎంతో సంతోషాన్ని కలిగించింది. సర్పంచ్‌గా నా మొదటి సమావేశంలోనే బహుమతి అందుకోవడం బంధనకల్ గ్రామ సర్పంచిగా, అలాగే ముస్తాబాద్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా నాకు ఎంతో గర్వకారణంగా ఉంది.

ఈ వేదికపైకి రావడానికి, ఈ గౌరవాన్ని పొందడానికి కారణమైన బంధనకల్ గ్రామ ప్రజలందరికీ పేరుపేరునా నా హృదయపూర్వక నమస్కారాలు తెలుపుకుంటున్నాను.



# సామాజిక కార్యకర్త రేషవేణి వేణు ఆవేదన

**విద్యార్థుల భవిష్యత్తుపై మబ్బులు కమ్మే**

**విద్యా కమిషన్ సిఫారసులు**

**ధర్మారం,మార్చి12(ప్రజా జ్యోతి న్యూస్):**ఆకునూరి మురళి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యా కమిషన్ చేసిన సిఫారసులు ప్రభుత్వ విద్యా కమిషన్ చేసినట్లుగా కాకుండా, కార్పొరేట్ విద్యా కమిషన్ సూచనల మాదిరిగానే కనిపిస్తున్నాయని సామాజిక కార్యకర్త రేషవేణి వేణు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సిఫారసులు విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే విధంగా,చదువుకు దూరం చేసే విధంగా ఉన్నాయనే ఆందోళన వ్యక్తమవుతోంది.అజ్ఞానం అనే అంధకారాన్ని తొలగించి జ్ఞానజ్యోతిని సమాజానికి అందించే ఉపాధ్యాయుల జీవితాలను కూడా చీకటి ప్రపంచంలోకి నెట్టే విధంగా ఈ సూచనలు కనిపిస్తున్నాయన్నారు.

మాతృభాష అవసరం లేదట --- ఇది ఎంతవరకు సమంజసం?

రాష్ట్రవ్యాప్తంగా తెలుగు తప్పనిసరి అని కేవలం స్టేట్ బోర్డు పాఠశాలల్లో మాత్రమే కాకుండా,రాష్ట్రంలో ఉన్న సీబీఎస్సీ,ఐసీఎస్ఈ,ఐబీ వంటి ఇతర బోర్డులకు అనుబంధంగా ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో కూడా 2026--27 విద్యాసంవత్సరం నుండి తప్పనిసరిగా బోధించాలి అని ప్రభుత్వం ఇప్పటికే సర్క్యులర్ జారీ చేసింది.

అయితే ఇదే రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన విద్యా కమిషన్ మాత్రం నర్సరీ నుండి యూనివర్సిటీ వరకు విద్యాబోధన పూర్తిగా ఇంగ్లీషులోనే జరగాలని సిఫారసు చేయడం శోచనీయం. ఇది మాతృభాషను, అంటే తల్లి భాషను అవమానపరచడమే అన్న భావన కలుగుతోంది.

తల్లి గర్భం నుండి బయటపడ్డ తర్వాత మనం పలికే మొదటి పలుకు అమ్మ భాషే. మాతృభాష తీయదనం జీవితాంతం మరువలేనిది. ఇప్పటికే రాష్ట్రంలో మాతృభాషకు ప్రాధాన్యం తగ్గుతున్న వేళ ఈ సిఫారసు మాతృభాష మనుగడకే ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉంది.

మనలో కొత్త ఆలోచనలు, భావాలు సహజంగా పుట్టుకొచ్చేది మాతృభాష ద్వారానే. మన భావోద్వేగాలను, మన అనుభూతులను మాతృభాషలోనే సులభంగా, సహజంగా వ్యక్తపరచగలం. పరాయి భాషలో అదే భావాలను అదే ఆహ్లాదంతో వ్యక్తీకరించడం అంత సులభం కాదు.

మాతృభాషను పక్కన పెట్టడం అంటే విద్యార్థులను తమ మూలాల నుండి, సంస్కృతి సంప్రదాయాల నుండి దూరం చేయడమే. "మొక్కై వంగనిది మానై వంగునా" అన్నట్టు చిన్నతనంలోనే మాతృభాషను నేర్పించకపోతే ఇంకెప్పుడు నేర్చుకుంటారు? మన సంస్కృతి సంప్రదాయాలు మట్టిలో కలిసిపోవాలా?

డిగ్రీ గురుకులాలు రద్దు చేయాలనడం విడ్డూరం

రాష్ట్రంలోని అన్ని సొసైటీ డిగ్రీ గురుకులాలలో ప్రధానంగా పేద, మధ్యతరగతి, ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనారిటీ మరియు ఆదివాసి గ్రామీణ కుటుంబాల బిడ్డలే విద్యను అభ్యసిస్తున్నారు.

ఇలాంటి గురుకులాలను రద్దు చేయడం అంటే పేద విద్యార్థుల నోట్లో మట్టి కొట్టినట్టే,ఇది వారిని ఉన్నత విద్యకు దూరం చేసే పన్నాగంలా కనిపిస్తోంది.

డిగ్రీ గురుకులాల్లో అడ్మిషన్లు పూర్తిగా నిండడం లేదని చెప్పడం ఒక కుంటి సాకే. అడ్మిషన్లు పూర్తి కాకపోవడానికి కారణం ఎవరు? ప్రభుత్వం కూడా దీనిపై ఆలోచించాలి.

గురుకుల డిగ్రీ కాలేజీలను దోస్త్ అడ్మిషన్ ప్రక్రియలో చేర్చాలి.లేదా ఇంటర్ విద్యార్థులకు గురుకుల కాలేజీలపై అవగాహన కల్పించి,కాలేజీలలో మౌలిక వసతులు మెరుగుపరచి, నాణ్యమైన భోజనం మరియు విద్యా ప్రమాణాలను పెంచాలి. అవసరమైతే గురుకుల ప్రవేశ పరీక్షను రద్దు చేసి, ఇంటర్ మెరిట్ ఆధారంగా అడ్మిషన్లు కేటాయించవచ్చు. కానీ దేవాలయాల్లాంటి ఈ విద్యాసంస్థలను మూసివేయడం అనేది పేద, బలహీన వర్గాల భవిష్యత్తును చీకటిలోకి నెట్టడమే అవుతుంది.



గురుకులాల్లో చదువుకున్న ఎంతో మంది విద్యార్థులు పేరుగాంచిన విశ్వవిద్యాలయాల్లో పీజీ, పీహెచ్‌డీ సీట్లను సాధించారు. అనేక మంది ప్రభుత్వ ఉద్యోగాల్లో కూడా ఎంపికయ్యారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం రద్దు --- పేదలకు భారమే

ఇంజనీరింగ్, ఫార్మసీ, డిగ్రీ ప్రైవేట్ కళాశాలలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ రద్దు చేయాలని కమిషన్ సిఫారసు చేయడం సిగ్గుచేటు.

ఇది పూర్తిగా ప్రైవేట్ కాలేజీల యాజమాన్యంతో కుమ్మక్కై తీసుకున్న నిర్ణయంలా కనిపిస్తోంది. పేద విద్యార్థుల తల్లిదండ్రులు తమ రక్తాన్ని చెమటగా మార్చి సంపాదించిన డబ్బును ఫీజుల పేరుతో జలగల్లా పీల్చుకునే పరిస్థితి వస్తుంది.

స్కాలర్‌షిప్‌లు ప్రభుత్వ నాయకులు తమ ఇళ్ల నుండి ఇచ్చేవి కావు. అవి విద్యార్థుల హక్కులు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు పూర్తి ఫీజు, బీసీ విద్యార్థులకు 60 శాతం ఫీజు రీయింబర్స్‌మెంట్ లభిస్తున్న పథకాన్ని రద్దు చేయడం వల్ల మధ్యతరగతి విద్యార్థులు ఉన్నత విద్యను కోల్పోయే ప్రమాదం ఉంది.

ఫీజు రీయింబర్స్‌మెంట్ పేద విద్యార్థుల ఉన్నత చదువులకు వెన్నుముకలాంటిది. కాబట్టి దీన్ని రద్దు చేయడం సమంజసం కాదు.

ఎప్ సెట్ రద్దు --- కార్పొరేట్ కాలేజీలకే లాభం

రాష్ట్రంలో ఎప్ సెట్ పరీక్షను రద్దు చేసి ఇంటర్ మార్కుల ఆధారంగా ఇంజనీరింగ్, ఫార్మసీ, వ్యవసాయ కాలేజీల్లో అడ్మిషన్లు ఇవ్వాలని సిఫారసు చేయడం కార్పొరేట్ ఇంటర్ కాలేజీల యాజమాన్యాలకు లాభం చేకూర్చే నిర్ణయంగా కనిపిస్తోంది.

మార్కులనే పరమావధిగా తీసుకుని నడిపే కార్పొరేట్ కాలేజీల వ్యాపారం పెరగడానికే ఇది దోహదపడుతుంది. దీనివల్ల ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదివే అనేక మంది విద్యార్థులు ఇంజనీరింగ్, ఫార్మసీ, వ్యవసాయ కాలేజీల సీట్లను కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుంది.

పాస్ శాతం పెంపు --- విద్యార్థులపై ఒత్తిడి పది, ఇంటర్ పాస్ పర్సంటేజ్‌ను 35% నుండి 45%కి డిగ్రీ మరియు పీజీ లో 50% పెంచాలి అనే సిఫారసు కూడా ఆందోళన కలిగిస్తోంది.

విద్యార్థుల జీవితం పర్సంటేజ్‌తోనే ముడిపడి ఉందా? పరీక్షల్లో వచ్చిన మార్కులే వారి ప్రతిభకు ప్రమాణమా? ప్రతి విద్యార్థి ప్రతిభ ఒకేలా ఉండదు.

కొంతమందికి చదువుపై ఆసక్తి ఉంటే, మరికొందరికి ఆటలు, సంగీతం, కళలపై ఆసక్తి ఉంటుంది. కాబట్టి విద్యార్థులను కేవలం పుస్తకాల పురుగులుగా మార్చడం సరైంది కాదు.

పాస్ పర్సంటేజ్ పెంచడం వల్ల విద్యార్థులపై మానసిక ఒత్తిడి పెరిగి వారి కలలు, ప్రతిభలు కాలరాయబడే ప్రమాదం ఉంది. పాస్ శాతం పెంచడం కంటే విద్యా ప్రమాణాలను మెరుగుపరచడం పై దృష్టి పెట్టాలి.

టీచర్ల జీతాలు తగ్గించాలనడం అన్యాయం

అన్ని వృత్తుల్లోకెల్లా ఉపాధ్యాయ వృత్తి అత్యంత విశిష్టమైనది. ఇది కేవలం ఉద్యోగం కాదు, సమాజ నిర్మాణానికి పునాది.

"తరగతి గది నాలుగు గోడల మధ్యే దేశ భవిష్యత్తు నిర్మాణం అవుతుంది" అని స్వామి వివేకానంద గారు చెప్పిన మాటలు యాదృచ్ఛికంగా చెప్పినవి కావు.

ఉపాధ్యాయులు విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాలను మాత్రమే కాకుండా మానవత విలువలు, క్రమశిక్షణ, దేశభక్తి, నీతి, నిజాయితీ వంటి విలువలను కూడా నూరిపోస్తారు.

ఇలాంటి ఉపాధ్యాయుల జీతాలను తగ్గించాలని సిఫారసు చేయడం వారి ఆత్మగౌరవాన్ని అవమానపరచడమే.

ఐదేళ్లకు ఒకసారి టీచర్లకు పరీక్ష --- అవసరమా?

ఉపాధ్యాయులు ఉద్యోగంలోకి వచ్చే ముందు టెట్, డీఎస్సీ వంటి కఠినమైన పరీక్షలు పాస్ అయ్యే తర్వాతే ప్రభుత్వ ఉద్యోగానికి ఎంపికవుతారు.

ఇలాంటి పరిస్థితిలో ఐదేళ్లకు ఒకసారి పరీక్ష నిర్వహించడం అంటే వారిని అభద్రత భావనలోకి నెట్టడమే. ఈ భయంతో వారు విద్యార్థులకు సరైన బోధన అందించగలరా అనే ప్రశ్న తలెత్తుతుంది.

పరీక్షల కంటే ఉపాధ్యాయులకు నూతన బోధనా విధానాలపై శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం మరింత ప్రయోజనకరం.

సమాజ హితం దృష్టిలో పెట్టుకొని నిర్ణయాలు అవసరం

ఈ విధంగా విద్యా కమిషన్ చేసిన సిఫారసులు ప్రజల్లో, ముఖ్యంగా విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల్లో అనేక సందేహాలను రేకెత్తిస్తున్నాయి. కాబట్టి విద్యా వ్యవస్థను బలోపేతం చేసే విధంగా, సమాజంలోని అన్ని వర్గాల మేలు దృష్టిలో పెట్టుకొని కమిషన్ తన సిఫారసులను ప్రభుత్వాన్నికి సూచించాలని విజ్ఞప్తి చేశారు.

## కరీంనగర్ పాల డెయిరీ వారి కళ్యాణమస్తు పథకం అందజేత



**తంగళ్ళపల్లి మార్చి 12 (ప్రజా జ్యోతి)**
తంగళ్ళపల్లి మండలం బాలమల్లుపల్లే గ్రామంలో పాడిరైతు ఎనిమిట్ల మల్లారెడ్డి-విజయ కూతురు అక్షితకు కరీంనగర్ డెయిరీ తరపున పుస్తేమట్టేలు అందజేసిన అగ్రహారం అసిస్టెంట్ మేనేజర్ ఉచ్చిడి రాజిరెడ్డి. ఈసందర్భంగా ఉచ్చిడి రాజిరెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ డెయిరీ అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని అందులో భాగంగా కళ్యాణమస్తు పథకం ద్వారా ఆడబిడ్డ పెళ్ళికి పుస్తేమట్టేలు అందజేశామని తెలిపారు. ఈకార్యక్రమంలో చిన్నలింగాపూర్ రూట్ సూపర్వైజర్ గుర్రం సతీష్ రెడ్డి,పాల ఉత్పత్తిదారుల సంస్థ అధ్యక్షులు వాసాల రాజిరెడ్డి,తిరుపతి,పాల ఉత్పత్తిదారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యుడిని కలిసిన హుజురాబాద్ కాంగ్రెస్ నాయకులు



**హుజురాబాద్, మార్చి 12, ప్రజా జ్యోతి :**
రాజ్యసభ సభ్యులు, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనను శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రాజ్యసభ సభ్యుడిని కలిసిన వారిలో రాష్ట్ర ఎస్సీ సెల్ మాజీ నాయకులు దొంత రమేష్, యువజన కాంగ్రెస్ నాయకులు టేకుల శ్రావణ్, బండ నవీన్, గంట కిరణ్ రెడ్డి, నరేష్ తదితరులు ఉన్నారు.

## టాటా (ఎ ఐ జి) ఇన్స్యూరెన్స్ నూతన బ్రాంచ్ ప్రారంభం

**తంగళ్ళపల్లి మార్చ్ 12 (ప్రజా జ్యోతి)**
తంగళ్ళపల్లి మండల కేంద్రంలో టాటా (ఎ ఐ జి) ఇన్స్యూరెన్స్ నూతన బ్రాంచ్ ను ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తంగళ్ళపల్లి మండల ప్రజలు మా టాటా ఏఐజి లో ప్రతి ఒక్కరూ చేరి మీ యొక్క కలలను నిజం చేసుకోనీ,ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎం వివేక్ ఆనంద్,ఏఎస్ఎమ్ రాజ్ కుమార్,సిఎస్ఎం సతీష్,సీనియర్ సూపర్ అసోసియేట్ కట్ట విద్య సాగర్,తంగళ్ళపల్లి బ్రాంచ్ మేనేజర్ పులి సతీష్,సత్యం రెడ్డి, సునీల్,అశోక్,చాంద్ పాషా,రంజిత్,సాయి,కృష్ణ,ఆసిఫ్,రాజు,సతీష్,సాయి కృష్ణ,జగన్మోహన్,శ్రీనివాస్,అరుణ్, రాజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నూతన అంగన్వాడి మరియు మహిళా సంఘ భవనాలకు భూమి

**కృతజ్ఞతలు తెలిపిన మహిళా సంఘాల సభ్యులు**

**తంగళ్ళపల్లి మార్చి 12 (ప్రజా జ్యోతి)**
తంగళ్ళపల్లి మండలంలోని జిల్లెళ్ళ గ్రామం లో 12 లక్షల రూపాయల తో నూతన అంగన్వాడి భవనం,10 లక్షలతో రూపాయలతో లక్ష్మీ మహిళా సమాఖ్య సంఘం నూతన భవనం మరియు కస్బే కట్కూర్ గ్రామం లో రెండు మహిళా సమాఖ్య భవనాలు సమన్వయ,భగవతి మహిళా వి వో భవనాలకు 10 లక్షల చొప్పున మంజూరు కాగా జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు నాగుల సత్యనారయణ గౌడ్,మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు వెలుముల స్వరూప తిరుపతి రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ టోనీ,మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు నేరాల నర్సింగం గౌడ్,జిల్లెళ్ళ సర్పంచ్ దుబ్బాక రజిత రమేష్,కట్కూర్ సర్పంచ్ బొడ్డు స్వాతి,డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి,నాయకులు పబ్బతి కృష్ణారెడ్డి,మునిగల రాజు,రాజేశ్వర్ రావు,నరేందర్,శ్రీనివాస్,ఉప సర్పంచ్ లు,వార్డు సభ్యులు,ఇందిరమ్మ కమిటీ



సభ్యులు,గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళసంఘ సభ్యులు పాల్గొన్నారు.

## నానో ఫెర్టిలైజర్ల వాడకంతో అధిక రాబడి

**- రత్నాపూర్ రైతు వేదికలో రైతులకు ఆధునిక వ్యవసాయంపై అవగాహన సమావేశం**

**- మంథని వ్యవసాయ సంచాలకులు అంజని**

**రామగిరి, మార్చి 12 (ప్రజాజ్యోతి) :**
రామగిరి మండలం రత్నాపూర్ రైతు వేదికలో వ్యవసాయ శాఖ (ఆత్మ) ఆధ్వర్యంలో రైతులు, మహిళా రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వరిలో మేలైన వంగడాల ఎంపిక, నానో ఫెర్టిలైజర్ల వినియోగం, ప్రకృతి వ్యవసాయం, కిచెన్ గార్డెన్‌లో పండించగల పంటలపై రైతులకు వివరంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మంథని వ్యవసాయ సంచాలకులు అంజని మాట్లాడుతూ రైతులు యూరియాను తగు మోతాదులో వినియోగిస్తూ నానో ఫెర్టిలైజర్లను ఉపయోగిస్తే పెట్టుబడి తగ్గడంతో పాటు మంచి దిగుబడులు సాధించి లాభాలు పొందవచ్చని తెలిపారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించడం ద్వారా రైతులు ఖర్చులను తగ్గించుకొని ఉత్పాదకతను పెంచుకోవచ్చని సూచించారు. ఉద్యానవన కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా. సువర్ణ, డా. ప్రణీత్ కుమార్ మాట్లాడుతూ మహిళలు ఇంటి ఆవరణలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసి



ఆకుకూరలు, వంకాయ, టమాట వంటి కూరగాయలను పండించుకోవాలని సూచించారు. దీని ద్వారా కుటుంబ సభ్యులకు పోషకాహారం లభించడంతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాటవుతుందని తెలిపారు. కేవీకే రామగిరిఖిల్లా శాస్త్రవేత్తలు డా. వెంకన్న, డా. కిరణ్ కుమార్ రైతులకు భూసార పరీక్షల ప్రాముఖ్యత, వాటి వల్ల కలిగే ప్రయోజనాలు, పుట్టగొడుగుల పెంపకం, ప్రకృతి వ్యవసాయం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. భూమి స్వభావాన్ని తెలుసుకొని పంటలను సాగు చేస్తే మంచి ఫలితాలు పొందవచ్చని వివరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రతిమ మాట్లాడుతూ మహిళలు కిచెన్ గార్డెన్‌లో ఆకుకూరలు పెంచడం ద్వారా కుటుంబ సభ్యులకు పోషకాహారం అందించి రక్తహీనత వంటి సమస్యలను నివారించవచ్చని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్, ఏపీఎం పద్మ, అరవింద్, నవీన్ తదితరులు పాల్గొన్నారు. అలాగే పెద్ద సంఖ్యలో రైతులు, మహిళా రైతులు హాజరై వ్యవసాయ నిపుణుల సూచనలను ఆసక్తిగా వినిపించారు.

## మోసం చేసిన కేసులో కోర్ట్ శిక్ష విధింపు. వేములవాడ రూరల్, సి. ఐ.

**వేములవాడ,మార్చ్,12:ప్రజాజ్యోతి.**
వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన మోసం చేసిన కేసులో నిందితులకు కోర్టు శిక్ష విధించినట్లు వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..హన్మజిపేట గ్రామానికి చెందిన కనపర్తి నారాయణ, 2006 వ సంవత్సరంలో వెగ్గలం రవికాంత్ మరియు దేవరపల్లి సంజీవ రెడ్డి అనే వ్యక్తులు ఉషా ఎయిర్‌లైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థను స్థాపించామని చెప్పి, డైరెక్టర్ కోటా కింద షేర్లు తీసుకుంటే మూడు సంవత్సరాల్లో పెట్టుబడిని మూడు రెట్లు చేస్తామని నమ్మించి మోసం చేశారు. వారి మాటలు నమ్మి ఫిర్యాదుదారు సహా 24 మంది రైతులు అప్పులు చేసి మొత్తం రూ.27,00,000/- పెట్టుబడి పెట్టారు. గడువు పూర్తైన తర్వాత డబ్బులు తిరిగి ఇవ్వాలని అడిగినప్పటికీ నిందితులు వివిధ కారణాలు చెప్పి డబ్బులు ఇవ్వకుండా మోసం చేసినట్లు ఫిర్యాదు అందడంతో వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్‌లో క్రైం నెం. 204/2014 కింద ఐపీసీ సెక్షన్ 420 తీ/ఃష 34 ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో దర్యాప్తు అనంతరం చార్జ్‌షీట్‌ను కోర్టులో దాఖలు చేయగా వేములవాడ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి కె. జ్యోతిర్మయ్ విచారణ అనంతరం నిందితులు వెగ్గలం రవికాంత్ మరియు దేవరపల్లి సంజీవ రెడ్డిలకు 3 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ.50,000/- చొప్పున జరిమానా మరియు



ఫిర్యాదు దారుడికి ఇద్దరు నిందితులనుండి చెరొక రూ.1,00,000/- మొత్తం గా రూ.2,00,000/- పరిహారం చెల్లించాలని తీర్పు వెలువరించారు. ఈ కేసులో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి. విక్రాంత్ సమర్థవంతంగా వాదనలు వినిపించారు.దర్యాప్తు అధికారిగా వేములవాడ రూరల్ సీ.ఐ సి హెచ్. దేవారెడ్డి వ్యవహరించారు. వేములవాడ రూరల్,సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, సి. హెచ్. వెంకట్రాజం పర్యవేక్షణలో కేసు దర్యాప్తు జరిగింది. కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ గా పి.సి. 414 బి. రమేష్ మరియు సిఎంఎస్ ఎస్ఐ కె. శ్రావణ్ (ఆర్ఎస్ఐ ఆఫ్ పోలీస్) ప్రాసిక్యూషన్ తరఫున సహకరించి నిందితులకు శిక్ష పడేలా మరియు బాధిలకు న్యాయం జరిగే విధంగా కృషి చేసినందుకు వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ అభినందించారు.

# సోషల్ మీడియా పై పోలీసుల ప్రత్యేకంగా నిఘా :ఎస్సై



**ఎల్లారెడ్డిపేట మార్చి 12 (ప్రజా జ్యోతి)** రెడ్డి పేట మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ లో ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్ రెడ్డి మాట్లాడుతూ సామాజిక మాధ్యమాలలో ఫేస్బుక్ ,వాట్సాప్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్, మొదలైన వాటిలో వ్యక్తిగతంగా గాని మతదేశాలకు, రాజకీయాలకు ఇతర సంబంధించిన ఫేక్ మెసేజ్లు, వీడియోలు ప్రజలు ఎవరు పోస్ట్ చేయడం ఫార్వార్డ్ చేయడం గానీ చేయవద్దని ఒకరినొకరు దూషించుకోరాదు శాంతి భద్రతకు విఘాతం కలిగిన పోలీస్ ఆదేశాలు ఎవరైనా ఉల్లంఘించిన పోస్ట్ చేసిన అడ్మిన్ లపై చట్టారీత్యా చర్యలు తీసుకోబడతాయని ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్ రెడ్డి తెలిపారు.

# హరిహర చారిటబుల్ ట్రస్టు తరఫున 25 కేజీ ల బియ్యం వితరణ కార్యక్రమం



**వేములవాడ,మార్చ్,12:ప్రజాజ్యోతి.**
చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో మంజెల లస్మయ్య పూరి గుడిసె ప్రమాదవశాత్తు దగ్ధం కావడం జరిగింది అనే విషయం తెలుసుకొని ఈరోజు వారికి హరిహర చారిటబుల్ ట్రస్ట్ తరఫున 25 కేజీ ల బియ్యం వితరణ చేయడం జరిగింది. వారిని పరామర్శించి వారికి ధైర్యం చెప్పడం జరిగింది. ఈ సంఘటన ద్వారా సర్వం కోల్పోయారని మానవత్వంతో వీరికి అందరూ సాయం చేయడానికి ముందుకు రావాలని హరిహర చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు కోరుకున్నారు

# పోగొట్టుకున్న ఫోన్ అప్పగింత



**కరీంనగర్ క్రైం,మార్చి 12,,ప్రజాజ్యోతి:**
సీఈఐఆర్ టెక్నాలజీతో పోగొట్టుకున్న ఫోనును బాధితునికి కరీంనగర్ రూరల్ పోలీసులు గురువారం అప్పగించారు, ఈ సందర్భంగా రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ బొమ్మకల్ గ్రామానికి చెందిన యశ్వాడ బాల సరస్వతి జనవరి 27న తన వన్ ప్లస్ మొబైల్ ఫోన్ పోగొట్టుకొని కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు మేరకు పోలీసులు సి ఈ ఐ ఆర్ టెక్నాలజీ సహాయంతో ఫోన్‌ను ట్రేస్ చేయగా అది మహారాష్ట్రలో ఉన్నట్లు గుర్తించారు.తన ఆదేశాల మేరకు కానిస్టేబుల్ విశ్వతేజ చర్యలు తీసుకుని ఆ ఫోన్‌ను రికవరీ చేశారు.అనంతరం గురువారం పోగొట్టుకున్న ఫోన్‌ను సంబంధిత యజమాని బాల సరస్వతికి అప్పగించామని ఆయన తెలిపారు,

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన సర్పంచ్ ఎలుక అంజనేయులు

**తిమ్మాపూర్ మార్చి 12 ( ప్రజాజ్యోతి )**
కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామానికి చెందిన తాళ్లపల్లి మహేష్ గౌడ్ ఇటీవల అకాల మరణం చెందిన సందర్భంగా వారి యొక్క కుటుంబ పరిస్థితిని ఆలోచించి సహృదయంతో సర్పంచ్ ఎలుక ఆంజనేయులు ఆధ్వర్యంలో మాజీ వైస్ వైస్ ఎంపీపీ ల్యాగల వీరారెడ్డి ఉప సర్పంచ్ అలాగే వార్డు సభ్యులు గ్రామదాతల సహాయంతో అందరూ కలిసి 45 వేల రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది.



మృతుడి కుటుంబానికి భార్యా ఇద్దరు కూతుర్లు ఒక కుమారుడు కలరు
కార్యమంలో సర్పంచ్ ఎలుక అంజనేయులు మాజీ వైస్ ఎంపీపీ ల్యాగల వీరారెడ్డి,ఉపసర్పంచ్ ల్యాగల దేవేందర్ రెడ్డి,మాజీఉపసర్పంచ్ కుంభం శ్రీనివాస్,మాజీ కోఆప్షన్ సభ్యులు భీరంమహేశ్వరీ,కనపర్తి చంద్రశేఖర్, వార్డుసభ్యులు గోనెల స్వప్న-సది,కుంభం లక్ష్మి-అశోక్, బోయిని సంగీత-సతీష్, పోతుగంటి అనిల్,కొర్రి వంశీ,బావండ్ల ప్రవీణ్, బోయిని శంకరయ్య,నాయకులు బొంగాని రమేష్,కెమ్మసారం తిరుపతి,ాఅిఎ ఏజెంట్,దేశిని ఐలయ్య,శ్రీరామ టెంట్ హౌస్ అల్లాడి రాంప్రసాద్,వాసవి ట్రేడర్స్, తమ్మనవేణి శ్రీనివాస్ యాదవ్ పాలకేంద్రం ఛైర్మెన్, చీకట్ల శ్రీనివాస్ పద్మకిరణం, చింతల శ్రీనివాస్, కారోబార్,చెవుల తిరుపతి, కనపర్తిబస్వారాజు,పోతుగంటి రమేష్, శాతవాహన హైచరిస్,మెరుగు మణిదీప్, తదితరులు పాల్గొన్నారు

# దళితవాదమే కాంగ్రెస్ పునాది.. మళ్లీ మేమే అధికారంలోకి వస్తాం

**- టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్**

తిమ్మాపూర్ మార్చి 12 ( ప్రజాజ్యోతి )
దళితవాదం పునాదితోనే కాంగ్రెస్ పార్టీ నిర్మితమై ఉన్నదని అందుకే దళితుల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పని చేస్తున్నదని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, శాసనమండలి సభ్యుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.
గాంధీభవన్లో జరిగిన టిపిసిసి ఎస్సి సెల్ చైర్మన్ గా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పదవీ ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఆది నుండి కాంగ్రెస్ పార్టీ దళితుల సంక్షేమానికి పాటుపడుతూ వస్తున్నదని, ఆ క్రమంలోనే రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తూ దళితుల పక్షపాతిగా పేరు తెచ్చుకున్నదని చెప్పారు. దళితులు కూడా కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండడం వల్లనే ఇన్నాళ్లు కేందాన్ని, రాష్ట్రాన్ని పాలించగలిగిందని ఆయన చెప్పారు. దళితులను విస్మరించే ఏ రాజకీయ పార్టీ కూడా మనుగడ సాధించదని ఆయన స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారం రేవంత రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలతోపాటు దళితులు సంతోషంగా ఉన్నారని, ఈ కారణంగానే వచ్చే ఎన్నికల్లో 100కు పైగా స్థానాలను గెలుచుకోవడం ద్వారా రాష్ట్రంలో తిరిగి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో ఎస్సీ విభాగం అత్యంత కీలక, ఈ విభాగాన్ని శక్తివంతంగా తీర్చిదిద్దే బాధ్యతను డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు అప్పగించామని ఆయన చెప్పారు. రానున్న రోజుల్లో దళితులకు అధిక ప్రాధాన్యాలు కల్పిస్తామని ఆయన చెప్పారు.
ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి దళితులు ప్రధాన భూమిక పోషించారన్నారు. ఆ క్రమంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా దళితుల అభినందికి పెద్దపీట వేస్తున్నారు. గతంలో ఎన్నడూ లేదు విధంగా నలుగురు ఎస్సీలకు మంత్రి పదవులు ఇచ్చిన ఘనత రేవంత్ రెడ్డికి దక్కిందన్నారు. రాష్ట్రంలో ఎస్సీ సెల్ ను బలోపేతం చేయడానికి కొత్త చైర్మన్ డాక్టర్



కవ్వంపల్లి సత్యనారాయణ తో కలిసి పనిచేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని, పూర్తిస్థాయిలో అతనికి సహకరిస్తానని చెప్పారు. రాహుల్ గాంధీ రాజ్యాంగం చేత పట్టుకొని దేశవ్యాప్తంగా తిరుగుతుండటం వల్ల దళితులకు సామాజిక హోదా పెరిగిందన్నారు. రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే దళితుల లక్ష్యం కావాలన్నారు. దేశ ప్రజల ఆత్మగౌరవాన్నీ ప్రధాని నరేంద్ర మోదీ అగ్ర రాజ్యం అమెరికాకు తాకట్టు పెట్టారని అద్దంకి విమర్శించారు. ట్రంప్ చెబుతేనే గ్యాస్,పెట్రోల్, డీజిల్ కొనే దుస్థితికి మోడీ చేరుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు.
టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ గా పదవి స్వీకారం చేసిన డాక్టర్ కదంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ దళితుల మధ్య సుహృద్భాన్ని భావాన్ని పెంచి వారి ఏకం చేసే లక్ష్యంగా పనిచేస్తానని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశీస్సులతోనే తాను ఎమ్మెల్యేగా, డీసీసీ అధ్యక్షుని కాగలిగానని, ఇప్పుడు కూడా ఎస్సీ సెల్ చైర్మన్ అయ్యానని వారి ఆశలు ఆశయాలను నెరవేర్చడమే కర్తవ్యం గా పనిచేస్తానని ఆయన హామీ ఇచ్చారు. దామాషా ప్రకారం ఎస్సీలకు 15 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు టిఆర్ఎస్ పాలనలో దళితులకు ఇచ్చిన అసైన్మెంట్ భూములను లాక్కున్నారని తిరిగి దళితులకు ఆ భూములను ఇప్పించాలని ఆయన కోరారు.అంతేకాకుండా అన్యాక్రాంతమైన భూములను స్వాధీనం చేసుకోవడానికి చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఎస్సీలకు ఉద్దేశించి ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఆయన కోరారు. టిఆర్ఎస్ పాలనలో దళితులు తీరని అవమానాలు ఎదుర్కొన్నారని, ఉపముఖ్యమంత్రిగా ఉన్న రాజయ్యను ఉన్నఫలంగా బర్తరఫ్ చేసి ఆయనను మానసిక క్షోభకు గురి చేశారన్నారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఆశయవాది జేబీ రాజు, బీసీ సంక్షేమం, రవాణా శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యేలు వేముల వీరేశం, తోట లక్ష్మీకాంత రావు, మందుల సామ్యేల్ ,శ్రీనివాస్ రెడ్డి,మేడిపల్లి సత్యం, నాగరాజు,మాజీ మంత్రులు మోత్కుపల్లి నర్సింహులు,గడ్డం వినోద్ వెంకటస్వామి మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, పుష్పలీల మాజీ ఎమ్మెల్యేలు ఆరెపల్లి మోహన్, సంపత్ కుమార్, ఎస్సీ సెల్ మాజీ చైర్మన్ ప్రీతం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు,జువ్వాడి నర్సింగ రావు,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం. పాపయ్య, దళిత ఉద్యమ నేత ఆరేపల్లి రాజేందర్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఐదుగురు ఉద్యోగులకు అసిస్టెంట్ కమిషనర్ టైమ్ స్కెల్ మంజూరు ::ఆలయ ఈవో రమాదేవి



ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో.... ఉప ప్రధానార్చకులుగా విధులు నిర్వహిస్తున్న ఐదుగురు ఉద్యోగులకు అసిస్టెంట్ కమిషనర్ టైమ్ స్కేల్ మంజూరైంది. ఈ మేరకు ఆలయ కార్యనిర్వహణాధికారి ఈవో రమాదేవి అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారు. అసిస్టెంట్ కమిషనర్ స్కేల్ పొందిన వారిలో ఉప ప్రధానార్చకులు పారువెల్లి భాను, కేశన్నగారి శ్రీకాంత్, చంద్రగిరి శరత్, నమిలికొండ రాజేశ్వర శర్మ మరియు తమ్మల విభాగం నుండి కటుకూరి వెంకటయ్య ఉన్నారు. వేములవాడ క్షేత్రంలో... సుదీర్ఘకాలంగా సేవలందిస్తున్న వీరికి పదోన్నతితో కూడిన స్కేల్ లభించడం పట్ల హర్షం వ్యక్తమవుతోంది. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ఈశ్వర్ సురేష్,పలువురు ఆలయ ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలకు సీమంతం కార్యక్రమం



**చొప్పదండి, మార్చి 12 ( ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం వెదురుగట్టలోని రామలింగంపల్లి అంగన్వాడీ కేంద్రంలో గురువారం గర్భిణీలకు సీమంతం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపివో నర్సింగరాణి మాట్లాడుతూ గర్భిణీలకు, ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు పోషకాహారం అందిస్తున్నట్లు తెలిపారు. ఐసిడిఎస్ సేవలో భాగంగా పౌష్టికాహారం, ప్రాథమిక విద్య, ఆరోగ్య సేవలను అందిస్తున్నట్లు చెప్పారు. పిల్లల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు కృషి చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో గర్భిణీ మహిళలకు పండ్లు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం అంగన్వాడీ లెవెల్ మానిటరింగ్ సపోర్ట్ కమిటీని ఎన్నుకున్నారు. చైర్మన్ గా గ్రామ సర్పంచ్ పెంచాల శ్రీనివాస్, సభ్యులుగా మారం సమత, మారం ఐలయ్య, కొమ్ము సుజాతలను నియమించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ నస్రత్, గ్రామ కార్యదర్శి శిరీష్, ఏఎన్ఎం లక్ష్మి, ఆశ వర్కర్ మంజుల, అంగన్వాడీ టీచర్లు గుల్లపల్లి రమాదేవి, చిలక లక్ష్మీ నరసమ్మ, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కనగర్తి గ్రామంలో దొంగతనం

**కొనరావుపేట, మార్చి.12(ప్రజాజ్యోతి)** కోనరావుపేట మండలం కనగర్తి గ్రామానికి చెందిన జాప కొమురవ్వ, ఇంటిలో దొంగతనం జరిగింది కొమురవ్వ భర్త దేవయ్య, ఇటీవలే మృతి చెందాడు ఇంటికి తాళం వేసి కూతురు ఇంటికి వెళ్ళింది గురువారం ఇంటికి వచ్చేసరికి తాళం పగలగొట్టి ఉండడంతో వెంటనే కొనరావుపేట పోలీసులకు సమాచారం అందించారు ఎస్సై ప్రశాంత్ రెడ్డి, చేరుకొని విచారణ చేసి డాగ్ స్కాడ్ తో తనిఖీలు చేపట్టారు. ఇంట్లో ఉన్న తులం నర బంగారూ ఆభరణాలు యాభై వేల రూపాయలు ఎత్తుకెళ్లినట్లు ఫిర్యాదు చేశారు బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## చికెన్, మటన్ సెంటర్లలో చెత్త నిర్వహణపై సూచనలు



**బుగ్గారం మార్చ్ 12 (ప్రజాజ్యోతి):** ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుగ్గారం గ్రామంలో గురువారం సర్పంచ్ నక్క రాజవ్వ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. గ్రామంలోని చికెన్, మటన్ సెంటర్లలో ఏర్పడుతున్న వ్యర్థాలను సక్రమంగా నిర్వహించాలని ఎంపీడీవో టి. వాసవి దుకాణ యజమానులకు సూచించారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రదేశాల్లో వేయాలని, గ్రామంలో పరిశు భ్రతను కాపాడేందుకు అందరూ సహకరించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అక్బర్, ఉప సర్పంచ్ జంగా లావణ్య,వార్డు సభ్యులు,షాపుల యజమానులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్దే దేయంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక




**గొల్లపెల్లి మార్చి 12 (ప్రజాజ్యోతి)** మండలం లోని వెంగాళాపురం గ్రామ పంచాయతీ భవనం ఆవరణలో సమావేశం గురువారం రోజున నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేడిపెల్లి రాంరెడ్డి అధ్యక్షతన కార్యదర్శి చంద్రపల్క విజేయ్ ఆధ్వర్యంలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ప్రత్యేకతను పురస్కరించుకుని కార్యక్రమంలో భాగంగా వచ్చేది ఎండాకాలం కాబట్టి మంచినీటి సరఫరా గురించి చర్చించారు

గ్రామ అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ ప్రజలు ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలు సకాలంలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు

గ్రామలో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహణపై ఈ సందర్భంగా సర్పంచ్ కార్యదర్శి గ్రామాభివృద్ధి కి సంబంధించిన పలు ప్రజా సమస్యలు పర్య వేక్షణ పరిష్కారంపై గ్రామ ప్రజలతో సమస్యలు అవసరాలు మౌలిక సదుపాయాలు మొదలైన ప్రజల విజ్ఞప్తుల పై చర్చించడం జరిగింది అని తెలిపారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అంగన్వాడి టీచర్స్ హెల్త్ డిపార్ట్మెంట్ ఏఎన్ఎం ఆశ కార్యకర్తలు ఎలక్ట్రిక్ సిబ్బంది గ్రామస్థాయి సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## వైద్య శిబిరానికి విశేష స్పందన



**కథలాపూర్, మార్చి 12(ప్రజాజ్యోతి):** 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆరోగ్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరాన్ని సర్పంచ్ న్యావనంది శేఖర్, వైద్యాధికారిణి సింధూజ ప్రారంభించారు. శిబిరంలో ఎముకలు, దంత, కంటి, సాధారణ వ్యాధులకు సంబంధించిన ఆరోగ్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. రోగులకు మెరుగైన వైద్యం కోసం కొందరిని ప్రభుత్వాసుత్రులకు సిఫార్సు చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్వో వేణుగోపాల్, ఉప సర్పంచ్ చెట్పల్లి ప్రసాద్, ఎంపిడిఓ శంకర్, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## సీతారాముల ఉత్సవ విగ్రహాలను అందించిన దాత మద్దుల గోపాల్ రెడ్డి



**ఎండపల్లి,మార్చి 12 ప్రజా జ్యోతి** మండలంలోని కొండాపూర్ గ్రామంలోని సీతారాముల ఆలయంలో త్వరలో నిర్వహించనున్న సీతారాముల కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఉత్సవ విగ్రహా దాత మాజీ సింగిల్ విండో చైర్మన్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి సుమారు రూ.50 వేల విలువ గల సీతారాముల ఉత్సవ విగ్రహాలను ఆలయ కమిటీ సభ్యులకుఅందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా దాత మాట్లాడుతూ ధార్మిక కార్యక్రమాలకు ఎల్లప్పుడూ సహకరిస్తానని గోపాల్ రెడ్డి తెలిపారు. కాగా త్వరలో జరగనున్న సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు గ్రామస్తులు ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నారు.

## పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**-మండల విద్యాధికారి కేతిరి దామోదర్ రెడ్డి.**

**మల్లాపూర్ మండలం. మార్చి 12 ( ప్రజా జ్యోతి. మాట్ల శ్రీనివాస్)** రేపటి నుండి జరుగ బోవు పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని మల్లాపూర్ మండల విద్యాధికారి కేతిరి దామోదర్ రెడ్డి తెలిపారు.

మండలం లో మూడు పరీక్ష కేంద్రాలు మల్లాపూర్ మోడల్ స్కూల్, రాఘవపేట, మరియు సాతారం గ్రామాల లో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని మొత్తం 436మంది విద్యార్థులు పరీక్షల కు హాజరు అవుతారని తెలిపారు.

పరీక్ష కేంద్రాలలో సరిపడా సిబ్బంది ని నియమించామని చెప్పారు. విద్యార్థులు ఒత్తిడి లేకుండా ప్రశాంత వాతావరణం లో పరీక్షలు రాసేలా అన్ని చర్యలు చేపట్టామని వారు తెలిపారు. పరీక్ష కేంద్రాల పరిధి లో 144సెక్షన్ అమలు లో ఉంటుందని తెలిపారు. ఉదయం 9.30నుండి 12.30 వరకు పరీక్షలు కొనసాగుతాయని,విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని కోరారు. ఏవైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే మా దృష్టి కి తీసుకు రావాలని తెలిపారు

# కవ్వంపల్లి పదవీ స్వీకారోత్సవానికి భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు

**తిమ్మాపూర్ మార్చి 12 ( ప్రజాజ్యోతి )**
కరీంనగర్ జిల్లా
తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు వాహనాల్లో భారీగా హైదరాబాద్ తరలి వెళ్లారు. హైదరాబాద్ వెళ్ళిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, కంది లక్ష్మి నారాయణ రెడ్డి,మోరపల్లి రమణారెడ్డి,శ్రీగిరి రంగారావు, తుమ్మనపల్లి శ్రీనివాసరావు,కుంట రాజేందర్ రెడ్డి, గోగూరి నరసింహారెడ్డి, మామిడి అనిల్ కుమార్,గంకిడి లక్ష్మారెడ్డి, పొన్నాల సంపత్,కేతిరెడ్డి ఎల్లారెడ్డి రవి,బుదారపు శ్రీనివాస్,గూడా కమలాకర్,కంది అశోక్ రెడ్డి,అల్లాడి చంటి, శ్రీనివాస్



గౌడ్,గొట్టుముక్కల సంపత్ రెడ్డి, ముప్పిడి సంపత్ రెడ్డి, పెరుక రవీందర్, అసోది శ్రీనివాస్,మోహన్, ఎలక రాజు,దుర్శెటి పరుశరామ్, మహేందర్,తమ్మనవేని రాములు గౌడ్, రెడ్డి రాజు, దుర్గం తిరుపతి, జింక మారుతి, బి సంతోష్, ఉప్పులేటి రాజు, ఎం. అనిల్ తదితరులు ఉన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి




**పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి**

ధర్మారం,మార్చి12(ప్రజా జ్యోతి న్యూస్):రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధిలోని ధర్మారం పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ధర్మారం మండలం కొత్తూరు గ్రామంలో గ్రామపంచాయతీ వద్ద "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా ధర్మారం ఎస్ఐ ప్రవీణ్ కుమార్ పర్యవేక్షణలో కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రపంచ గురువు ఎస్పీ నాయక్, పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి, ఏసీపి జీ. కృష్ణ, సీఐ ప్రవీణ్ కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రపంచ గురువు ఎస్పీ నాయక్,డీసీపీ బి.రామ్ రెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ నియంత్రణ, సైబర్ నేరాలు అరైవ్ అలైవ్,రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నదని తెలిపారు.యువత చెడు స్నేహాలు ప్రలోభాలకు లోనుకాకుండా తమ లక్ష్యాలపై దృష్టి పెట్టాలని సూచించారు.ఒక్కసారి డ్రగ్స్‌కు బానిస అయితే ఆరోగ్యం,చదువు,కుటుంబ జీవితం తీవ్రంగా దెబ్బతింటాయని అన్నారు. డ్రగ్స్ సమస్య కేవలం వ్యక్తిగత సమస్య మాత్రమే కాకుండా సమాజానికి కూడా ప్రమాదకరమని పేర్కొన్నారు. ఎవరైనా డ్రగ్స్ విక్రయం, వినియోగం చేస్తున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి అని పిలుపునిచ్చారు.
పిల్లల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతని డీసీపీ తెలిపారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి మంచి మార్గంలో ముందుకు సాగాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు గమనించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని చెప్పారు.డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద ఫోన్ కాల్స్, మెసేజ్‌లు,లింకులు,ఓటీపీలు ఎవరితోనూ పంచుకోకూడదని హెచ్చరించారు.అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలని తెలిపారు.వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం,మితిమీరిన వేగంతో వాహనం నడపకపోవడం,డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించకపోవడం వంటి నియమాలు పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ రూపుల నాయక్, కొత్తూరు గ్రామ సర్పంచ్ భూక్య సంగీత ఆంజనేయులు,వివిధ గ్రామాల సర్పంచ్లు, యువకులు,మహిళలు ప్రజలు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులపై వార్డు ప్రజలతో చైర్మన్ సమావేశం

**ఘన స్వాగతం పలికిన వార్డు ప్రజలు**



**జమ్మికుంట, మార్చి12 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట మున్సిపాలిటీలో నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమంలో 17వ వార్డును మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్, కౌన్సిలర్లు బత్తుల లక్ష్మయ్య, గుర్రం కావ్య పరశు రాం, కుతాడి తిరుపతి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ సందర్శించారు. ఈ సందర్భంగా వార్డుకు వచ్చిన ప్రజాప్రతినిధులను స్థానికులు, అడ్వకేట్ దూడపాక శ్రీనివాస్ వార్డులోకి ఆహ్వానించి శాలువాలతో సత్కరించారు. తొలిసారి వార్డు సమస్యలను తెలుసుకోవడానికి వచ్చిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్‌కు ప్రత్యేకంగా ఎంబ్రాయిడరీ చేసిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జ్ఞాపికగా అందజేశారు.ఈ సందర్భంగా అడ్వకేట్ దూడపాక శ్రీనివాస్ మాట్లాడుతూ... డాక్టర్ అంబేద్కర్ ఆశయాల ప్రకారం ప్రభుత్వ పథకాల ఫలాలు చివరి వ్యక్తి వరకు చేరేలా కృషి చేయాలని కోరారు.
వార్డులో ఉన్న ప్రధాన సమస్యలైన అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ, సీసీ రోడ్ల నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులు చేపట్టాలని ప్రజలు కోరగా, వాటిపై ప్రజాప్రతినిధులు సానుకూలంగా స్పందించారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఆర్పీలు శ్రీదేవి, బాను, శిరీష, సరిత, సిఎల్ ఆర్పీ జ్యోతి, ఆశ వర్కర్ సుజాత, అధికారులు మహేష్, కిరణ్, సిబ్బంది మరియు వార్డు ప్రజలు మాలిక్ పాషా, శంకర్, స్వరూప, షమీమ్, సరోజన, రాజిరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# డయల్ 100కుదుర్వినియోగం చేసిన వ్యక్తిపై కేసు నమోదు రిమాండ్ కు తరలింపు



**గంభీరావుపేట మార్చి 12 (ప్రజా జ్యోతి):** గంభీరావుపేట మండలం నర్మల గ్రామానికి చెందిన రాజబోయిన.కృష్ణకాంత్ అను వ్యక్తి బుధవారం అర్ధరాత్రి సమయంలో అనవసరంగా 100 డయల్ కి పలుమార్లు ఫోన్ చేసి గొడవ జరగపోయినా జరిగినట్లు ఫోన్ చేస్తూ, 100 డయల్ చేసి సమయాన్ని దుర్వినియోగం చెయ్యగా. రాజబోయిన .కృష్ణకాంత్ ఇంటికి వెళ్లగా బ్లూకోట్ సిబ్బందితో దురుసుగా మాట్లాడి విధులకు ఆటంకం ఏఎస్ఐ ఎం శ్రీనివాస్ కేసు నమోదు చేసి రిమాండుకు తరలించారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సాఫ్ట్ స్కిల్స్ మరియు కమ్యూనికేషన్ స్కిల్స్ పైన రెండు రోజుల శిక్షణ కార్యక్రమం




**గంభీరావుపేట మార్చ్ 12 (ప్రజా జ్యోతి):**
తెలంగాణ ప్రభుత్వం తాజాగా ఇచ్చిన ఉత్తర్వులను ఆదేశించి కరీంనగర్ లోని శాతవాహన విశ్వవిద్యాలయం పరిధి లోని అన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు 100 వంద రోజులు ప్రణాళిక ఇవ్వడం జరిగింది. దానిలో భాగంగా గంభీరావుపేట కు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులలో నైపుణ్యాలను పెంపొందించే పనిలో భాగంగా సాఫ్ట్ స్కిల్స్ మరియు కమ్యూనికేషన్ స్కిల్స్ ని రెండు రోజుల వర్క్ షాప్ నిర్వహించేందుకు విశ్వవిద్యాలయం వారు అనుమతులు ఇచ్చారు. ఈ రెండు రోజుల వర్క్ షాప్ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల అగ్రహారం మరియు జ్యోతిబాపూలే డిగ్రీ కళాశాల ఎల్లారెడ్డిపేట వారు పాల్గొంటారని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వి. విజయలక్ష్మి తెలియజేశారు. ఈ వర్క్ షాప్ నిర్వహించే తేదీలను త్వరలో తెలియజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఎం ప్రభాకర్,డాక్టర్ వై ఆంజనేయులు, డాక్టర్ జె శ్రవణ్ కుమార్, డాక్టర్ అడివిష్ణు, వి. వాణి,బి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ఒంటరితనం భరించలేక యువకుడి ఆత్మహత్య

**జమ్మికుంట, మార్చి12( ప్రజాజ్యోతి ):**



జమ్మికుంట పట్టణంలో ఓ యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన చోటుచేసుకుంది. మృతుని తండ్రి తెలిపిన వివరాల ప్రకారం హౌసింగ్ బోర్డ్ కాలనీలో నివాసం ఉండే శివరాత్రి గణేష్ (19) ఒంటరితనాన్ని భరించలేక జీవితంపై విరక్తి చెంది తన ఇంటి పక్కన ఉన్న ఆలకుంట్ల కర్రయ్య రేకుల షెడ్డులో ఎవరు లేని సమయంలో చీర సాయంతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.
డ్రగ్స్ వినియోగం యువత భవిష్యత్తుకు ముప్పు

# ఫ్లైఓవర్‌పై నుంచి దూకి యువకుడు మృతి



**జమ్మికుంట, మార్చి12 ( ప్రజాజ్యోతి ):**
జమ్మికుంట పట్టణంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. గుర్తుతెలియని సుమారు 28 ఏళ్ల యువకుడు ఆర్ఓబీ సమీపంలోని ఫ్లైఓవర్‌పై నుంచి కిందికి దూకి ఆత్మహత్యాయత్నం చేశాడు. ఈ ఘటనను గమనించిన స్థానికులు వెంటనే స్పందించి అతడిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే తీవ్ర గాయాల కారణంగా చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందినట్లు సమాచారం.ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు. మృతుడు ఎవరు, ఏ ప్రాంతానికి చెందినవారు అనే విషయంపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# జమ్మికుంటలో పదవ తరగతి పరీక్షలకు పూర్తి ఏర్పాట్లు

**6 పరీక్షా కేంద్రాల్లో 1,092 మంది విద్యార్థులు**

**పరీక్షలకు 30 నిమిషాల ముందే సెంటర్ చేరుకోవాలి**

**పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 144 అమలు,**

**అన్ని సెంటర్ల లో అందుబాటులో వైద్య సిబ్బంది**

**పది లో ఉత్తమ ఫలితాలు సాధించాలి**

**మండల విద్యాధికారి హేమలత**

**జమ్మికుంట, మార్చి12 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంటలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాధికారి హేమలత తెలిపారు. ఈ నెల 14 నుంచి ఏప్రిల్ 13 వరకు జరిగే పదవ తరగతి పరీక్షల కోసం జమ్మికుంట పట్టణంలో ఐదు పరీక్షా కేంద్రాలు, వావిలాల గ్రామంలో ఒక పరీక్షా కేంద్రం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 240 మంది విద్యార్థులు, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 190 మంది విద్యార్థులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆబాది జమ్మికుంటలో 180 మంది విద్యార్థులు, శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయంలో 210 మంది విద్యార్థులు, స్వామి వివేకానంద పాఠశాలలో 157 మంది విద్యార్థులు, వావిలాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 115 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. మొత్తం ఆరు పరీక్షా కేంద్రాల్లో కలిపి 1,092 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు.

విద్యార్థులు పరీక్ష ప్రారంభానికి కనీసం 30 నిమిషాల ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో సెక్షన్ 144 అమలు



చేస్తామని అధికారులు తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని ఎంఈఓ హేమలత ఆకాంక్షించారు. అలాగే కరీంనగర్ జిల్లాలోని జమ్మికుంట మండలం పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించి మొదటి స్థానంలో నిలవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు సీఎస్‌లు, డీఓలు మరియు సంబంధిత అధికారులు అందరూ సమన్వయంతో పని చేయాలని కోరారు.

# కవ్వంపెల్లి కి అభినందనలు తెలిపిన ఇంగిలే రామారావు



**జమ్మికుంట, మార్చి12 ( ప్రజాజ్యోతి ):** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ విభాగం చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపెల్లి సత్యనారాయణ ని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. హైదరాబాద్ గాంధీభవన్‌లో చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన కవ్వంపెల్లి సత్యనారాయణ కలిసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇంగిలే రామారావు మాట్లాడుతూ కవ్వంపెల్లి సత్యనారాయణ ప్రజా జీవితంలో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు ఇంకా మంచి సేవ చేయాలని ఆకాంక్షించారు.

# భారతీయ జనతా పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం




**గంభీరావుపేట మార్చి 12 (ప్రజా జ్యోతి):** భారతీయ జనతా పార్టీ గంభీరావుపేట మండల అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో గురువారం రోజున కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్ గంగాడి మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో స్థానిక సంస్థల ఎన్నికలలో మరియు మున్సిపల్ ఎన్నికలలో బిజెపి నాయకులు ప్రజాప్రతినిధులుగా ఎన్నికైనందుకు గాను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు శ్రీ బండి సంజయ్ కుమార్ మార్చి 14 శనివారం ఉదయం 6 గంటలకు కరీంనగర్ లోని మహాశక్తి అమ్మవారు ఆలయం నుండి కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయం వరకు 40 కిలోమీటర్ల మేర అంజన్న ఆశీర్వాద పాదయాత్రను చేపట్టడం జరిగింది, ఈ పాదయాత్రకు గంభీరావుపేట మండల నాయకులు భాజపా సర్పంచులు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ విగ్నేష్ గౌడ్, దేవసాని కృష్ణ ఉపాధ్యక్షులు నర్సింలు దేవరాజు నాయకులు డాక్టర్ సత్యనారాయణ దేవరాజు రవీందర్ నర్సింలు దేవేందర్ యాదవ్ రవీందర్ నాయక్ ఎల్లం నరేష్ భాస్కర్ నాయక్ రాజు తిరుపతి దేవేందర్ నాయక్ నాయకులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచులకు ప్రజా పాలనపై ఒక్కరోజు శిక్షణ తరగతులు



**ఎల్లారెడ్డిపేట మార్చి 12( ప్రజా జ్యోతి)** ప్రణాళిక పైన తంగళ్ళపల్లి మండలంలోని వ్యవసాయ యూనివర్సిటీ కళాశాల ఆడిటోరియంలో ఒక్కరోజు శిక్షణా కార్యక్రమాన్ని ఎల్లారెడ్డిపేట మండలంలోని 26 గ్రామాల సర్పంచ్లకు శిక్షణ లో పాల్గొని గ్రామపంచాయతీలో అమలు చేస్తున్న విషయాల పైన శిక్షణ పొందారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఎంపీడీవో సత్తయ్య చారి, ఎంపిఓ జోగం రాజుతో పాటు జిల్లా చెందిన అధికారులు పాల్గొన్నారు

# రక్తదానం చేసి ప్రాణం కాపాడిన యువకుడు



**మెట్‌పల్లి, మార్చి 12 (ప్రజా జ్యోతి ):** పట్టణంలో అత్యవసర సమయంలో రక్తదానం చేసి ఒక మహిళ ప్రాణాన్ని కాపాడిన ఘటన చోటుచేసుకుంది. పట్టణంలోని తిరుమల నర్సింగ్ హోంలో చికిత్స పొందుతున్న లక్ష్మీ అనే మహిళకు 'ఏ' పాజిటివ్ రక్తం అత్యవసరంగా అవసరమైంది. ఈ విషయం తెలుసుకున్న ఆక్టివ్ బ్లడ్ డోనర్ కర్నాల గౌతమ్ వెంటనే స్పందించి బ్లడ్ బ్యాంక్‌కు వెళ్లి రక్తదానం చేశారు. హనుమాన్ దీక్షలో ఉండి కూడా వెంటనే స్పందించి రక్తదానం చేయడం అందరి ప్రశంసలు అందుకుంది. రక్తదాతల అనుసంధానకర్త ఉదయ్ కుమార్, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, అభినందించారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో నూతన స్కానింగ్ కేంద్రం ప్రారంభం




**మెట్‌పల్లి, మార్చి 12 (ప్రజా జ్యోతి):** మెట్‌పల్లి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన స్కానింగ్ కేంద్రాన్ని కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ ప్రారంభించారు. అదే సందర్భంగా మహిళల ఆరోగ్య రక్షణ కోసం హెచ్‌పీవీ టీకా కార్యక్రమాన్ని కూడా ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆధునిక వైద్య సదుపాయాలను పెంచడం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించవచ్చని తెలిపారు. కొత్త స్కానింగ్ కేంద్రం ద్వారా గర్భిణీలు, మహిళలు మరియు ఇతర రోగులు స్థానికంగానే అవసరమైన పరీక్షలు చేయించుకునే అవకాశం కలుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకారి నవీన్ కుమార్, కౌన్సిలర్లు నరేష్, ప్రవీణ్, వైద్యులు, సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# వీధి నల్లాల దొంగ అరెస్టు

**ఐదు గ్రామాల్లో వీధి నల్లాలు దొంగతనం**

**సిరిసిల్ల అంబికా నగర్ కు చెందిన దొంగ అరెస్టు మరొకరు పరారు**




**కోనరావుపేట, మార్చి.12(ప్రజాజ్యోతి)** కోనరావుపేట మండలంలోని మర్తనపేట నాగారం కొలనూరు సుద్దాల ధర్మారం గ్రామాలలో దాదాపు 50 వీధి నల్లాల దొంగతనం చేసిన నిందితుడు సిరిసిల్ల అంబికా నగర్ కు చెందిన గుర్రం వినయ్ ,ని కోనరావుపేట గ్రామ శివారులో పట్టుకున్నట్లు ఎస్సై కే ప్రశాంత్ రెడ్డి, తెలిపారు. నిందితుడి నుండి చోరీకి ఉపయోగించిన టీవీఎస్ ఎక్సెల్ సూపర్ వాహనాన్ని స్వాధీనం చేసుకొని అతన్ని రిమాండ్ కు తరలించారు. ఇతనితో పాల్గొన్న మరో నిందితుడు గంట మల్లేశం పరారీలో ఉన్నాడని త్వరలోనే అతన్ని పట్టుకుంటామని ఎస్సై కే ప్రశాంత్ రెడ్డి తెలిపారు.

## గ్రామ ప్రజలకు ఆదర్శంగా నిలిచిన యువకుడు -- ప్రమాదకర మలుపుల వద్ద కుంభాకార అద్దం ఏర్పాటు



**రాయికల్, మార్చి 12 (ప్రజా జ్యోతి)**
గ్రామాల్లో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు రావాల్సిన అవసరం ఉంది. ఈ దిశగా ఒక మంచి ఆలోచనతో ముందడుగు వేసి గ్రామ ప్రజలకు ఆదర్శంగా నిలిచారు కొక్కు రంజిత్.

గ్రామానికి చెందిన కొక్కు రంజిత్ ప్రమాదకరమైన మూల మలుపుల వద్ద తరచూ జరిగే ప్రమాదాలను నివారించేందుకు కుంభాకార ట్రాఫిక్ అద్దాన్ని ఏర్పాటు చేయాలని ముందుకు వచ్చారు. ఇందుకోసం ఆయన ఒక కుంభాకార అద్దాన్ని గ్రామ సర్పంచ్ కు అందజేశారు. గ్రామ ప్రజల భద్రత కోసం తీసుకున్న ఈ చొరవకు గ్రామస్థులు ఆయనను అభినందించారు. కుంభాకార ట్రాఫిక్ అద్దాలు రోడ్డు భద్రతలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. పాలికార్బోనేట్ లేదా యాక్రిలిక్ వంటి మన్నికైన పదార్థాలతో తయారు చేసిన ఈ అద్దాలు బ్లైండ్ మలుపులు, రోడ్డు కూడళ్ల వద్ద ఏర్పాటు చేయబడతాయి. ఇవి సుమారు 160 డిగ్రీల వరకు వైడ్ యాంగిల్ వ్యూ అందిస్తూ డ్రైవర్లు ఎదురుగా వచ్చే వాహనాలు, పాదచారులు లేదా ఇతర అడ్డంకులను ముందుగానే గుర్తించేందుకు సహాయపడతాయి. దీంతో ప్రమాదకరమైన మలుపుల వద్ద ఢీకొనే ప్రమాదాలు గణనీయంగా తగ్గే అవకాశం ఉంటుంది.

గ్రామ ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకుని తీసుకున్న ఈ మంచి ఆలోచనకు గ్రామస్థులు కొక్కు రంజిత్‌ను ప్రత్యేకంగా అభినందిస్తున్నారు. ఇలాంటి కార్యక్రమాలు గ్రామాల్లో రోడ్డు భద్రతను పెంపొందించడమే కాకుండా, యువతలో సామాజిక బాధ్యతను కూడా పెంచుతాయని గ్రామ పెద్దలు పేర్కొన్నారు.

గ్రామాభివృద్ధి కోసం యువత ముందుకు రావడం ఆనందకరమైన విషయం అని, ఇలాంటి మంచి కార్యక్రమాలు మరెందరికో ప్రేరణగా నిలవాలని గ్రామ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీరటి శ్రీనివాస్ మ్రరిపెల్లి శ్రీనివాస్ బోగ రాజు రొట్టె శ్రీధర్ నల్లపు అంజయ్య సోమ అంజిరెడ్డి కంటే నాగభూషన్ రవి భూయయ్య తదితరులు పాల్గొన్నారు

## ప్రెస్ క్లబ్ భవనానికి స్థలం కేటాయించాలని వినతి

**రాయికల్, మార్చి 12 (ప్రజా జ్యోతి)**



రాయికల్ మున్సిపల్ కార్యాలయంలో గురువారం మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్, కమిషనర్ కీర్తి నాగరాజులకు ప్రెస్ క్లబ్ భవనానికి స్థలం కేటాయించాలని ప్రెస్ క్లబ్ జేఏసీ ఆద్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చింతకుంట సాయికుమార్ మాట్లాడుతూ పట్టణంలో జర్నలిస్ట్ సేవలు అందించుటకు శాశ్వత ప్రెస్ క్లబ్ భవనం అత్యంత అవసరం ఉన్నది. ప్రజలకు, రాజకీయ నాయకులకు, ప్రభుత్వానికి అధికారులకు సామాజిక సేవ సంస్థలు, విద్యార్థి, యువజన, కుల తదితర సంఘాల భావ వ్యక్తీకరణ కోసం, సమస్యల పరిష్కారానికి అందరికి అందుబాటులో పాత్రికేయుల సేవలు అత్యవసరంగా మారాయి. ఇట్టి ప్రజా సౌకర్యాలన్నింటిని దృష్టిలో పెట్టుకుని రాయికల్ పట్టణంలోని ప్రభుత్వ పరిధిలో ఉన్న ఖాళీ స్థలంలో దాదాపు మూడు గుంటలకు తగ్గకుండా ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం కొరకు భూమి కేటాయించవలసిందిగా పురపాలక సంఘం తరుపున తీర్మానం చేసి సంబంధిత శాఖల అధికారులకు పంపించి అట్టి భూమిని కేటాయించాలని వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్ తురగ సౌజన్య, కమీషనర్ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ జేఏసీ ప్రధాన కార్యదర్శి సింగిడి శంకరయ్య, కోశాధికారి కడకుంట్ల జగదీశ్వర్, గౌరవ అధ్యక్షులు సయ్యద్ రసూల్, ఉప అధ్యక్షులు యచమనేని కిరణ్ రావు సీనియర్ జర్నలిస్టులు ఎండి ముజఫర్, మాజీ అధ్యక్షులు వాసరి రవి, వాసం లింబాద్రి గంగాధరి సురేష్, సభ్యులు ఇమ్మడి విజయ్ కుమార్, గట్టుపెల్లి నరేష్, ఎండి షాకీర్, గన్నవరం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవి వేడిలో ఉపాధి హామీ కూలీలకు చల్లని తోడు

**- ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ**

మెట్‌పల్లి, మార్చి 12 (ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా గురువారం మండలంలోని జగ్గసాగర్ గ్రామంలో ఉపాధి హామీ కార్మికులకు ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామ సర్పంచ్ పుల్ల సాయి గౌడ్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు.



ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ

తీవ్ర ఎండల్లో పని చేసే కూలీలు ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి నీటితో పాటు ఓఆర్ఎస్ తీసుకోవడం అవసరమని సూచించారు. ప్రభుత్వం కార్మికుల ఆరోగ్య రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ఇల్లేందుల రాజు, ఉప సర్పంచ్ లక్మ చిన్నయ్య, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ కుమార్, వార్డ్ సభ్యులు ఎం.డి. అజహారోద్దీన్, లక్మ కవితతో పాటు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పారిశుద్ధ్య పనులు

**మెట్‌పల్లి, మార్చి 12 (ప్రజా జ్యోతి):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 1వ వార్డు జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలు, చెత్తాచెదారాన్ని తొలగించి ఆటోలో తరలించే పారిశుద్ధ్య పనులు చేపట్టారు. అలాగే 11వ వార్డులో నిర్వహించిన పారిశుధ్య పనులను మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి పర్యవేక్షించారు.

ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకారి నవీన్, కౌన్సిలర్లు బత్తుల నరేష్, ధోనికెల శిరీష నవీన్, మాసుల ప్రవీణ్, నునుగొండ నరేష్, పందిరి రమేష్, రెబ్బెస్ మహేష్, ఖాజా అజీమ్, సానిటరీ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్,



ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, నరేష్ నిజాం తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా స్థాయి అస్మిత కే లో ఇండియా క్రీడా పోటీల్లో సత్తా చాటిన రామాజీపేట్ విద్యార్థినీలు



**రాయికల్, మార్చి 12 (ప్రజా జ్యోతి)**
కేంద్ర యువజన క్రీడ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అస్మిత కేలో ఇండియా జిల్లాస్థాయి కబడ్డీ పోటీల్లో రామాజీపేట్ ఉన్నత పాఠశాల విద్యార్థినిలు అండర్ 17 కబడ్డీ పోటీల్లో మొదటి స్థానం సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గజ్జేల నరేందర్,వ్యాయామ ఉపాధ్యాయులు ప్రతాప్ రెడ్డి తెలిపారు. అలాగే షాట్ పుట్ విభాగంలో రెండో స్థానం సాధించినట్లు తెలిపారు. ఇట్టి బహుమతులను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ బి. ఎస్. లత, జిల్లా విద్యాధికారి రాము,జిల్లా క్రీడల అధికారి రవికుమార్ చేతుల మీదుగా అందుకున్నట్లు వారు తెలిపారు. కాగా జిల్లా స్థాయి లో రాణించి పాఠశాల,గ్రామ కీర్తిని చాటిన విద్యార్థినిలను ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు గ్రామ ప్రజా ప్రతినిధులు, యువజన క్రీడాకారులు అభినందించారు

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బాయ్స్ హైస్కూల్‌లో కార్యక్రమం

**మెట్ పల్లి, మార్చి 12 (ప్రజా జ్యోతి):**
ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మెట్ పల్లి పట్టణంలోని బాయ్స్ హైస్కూల్‌లో ఏడవ రోజు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. పట్టణంలోని 1వ వార్డులో ఉన్న పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకారి నవీన్ కుమార్, కౌన్సిలర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రతిజ్ఞ చేయించారు. శీల్ టికెట్లను మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకారి నవీన్ కుమార్, కౌన్సిలర్లు పంపిణీ చేశారు.

## టీకాలతోనే గాలికుంటూ నివారణ

**కథలాపూర్, మార్చి 12(ప్రజాజ్యోతి):** పశువులకు ముందస్తుగా టీకాలు వేయడంతో గాలికుంటూ వ్యాధి నివారణ చేయవచ్చని మండల పశువైద్యాధికారి దివ్యశ్రీ అన్నారు. మండల పరిధిలోని చింతకుంట, రాజారాం తండాలో ఆవులు, ఎద్దులు, గేదెలకు గురువారం ఉచితంగా టీకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచులు మాట్లాడుతూ రైతులు పశువులకు తప్పని సరిగా టీకా వేయించాలని సూచించారు. మూడు నుంచి 4 నెలల వయస్సు పైబడిన పశువులకు,గేదెలకు గాలి కుంటు నివారణ టీకాలు అందించినట్లు వైద్యాధికారి తెలిపారు. కార్యక్రమంలో సర్పంచులు నాగం భూమయ్య, లావుడ్య తిరుపతి నాయక్, ఆయా గ్రామాల పాడిరైతులు పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బీర్ పూర్ పీఎం శ్రీ పాఠశాలలో కిచెన్ గార్డెన్ సందడి: ప్యానెల్ టీం ప్రశంసలు

**బీర్ పూర్, మార్చి 12షొప్రజా జ్యోతి ) :**



బీర్ పూర్ మండలంలోని పీఎం శ్రీ ప్రాథమిక పా ఠ శా ల ను గురువారం జిల్లా విద్యాశాఖ ప్యానెల్ ఇన్స్పెక్షన్ టీం సందర్శించింది. ఈ సందర్భంగా పాఠశాలలో సేంద్రియ పద్ధతిలో పెంచుతున్న కిచెన్ గార్డెన్‌ను చూసి అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు.

తాజా కూరగాయల పంపిణీ:కిచెన్ గార్డెన్‌లో పండించిన తాజా టమాటాలు, క్యాబేజీ, ఆలుగడ్డలు, వంకాయలు, కొత్తిమీర, మెంతి, పాలకూరలను మధ్యాహ్న భోజనం కోసం వంట సిబ్బందికి అందజేశారు. నోడల్ ఆఫీసర్ గోవర్ధన ప్రసాద్ మాట్లాడుతూ.. విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంతో పాటు, ఈ గార్డె లో కిలోలు, గ్రాములు మరియు చతుర్విధ ప్రక్రియలను తరాజు ద్వారా నిత్యజీవితానికి అన్వయించుకుంటూ నేర్చుకోవడం అభినందనీయమన్నారు. అవార్డుల పాఠశాలగా గుర్తింపు:

పాఠశాల రికార్డులు, విద్యార్థుల హాజరు, ఎఫ్.ఎల్.ఎస్, ఎఫ్.ఎల్.ఎన్ ప్రగతిని టీం పరిశీలించింది. ఇటీవల రాష్ట్రస్థాయి ఉత్తమ పీఎం శ్రీ స్కూల్ అవార్డు, జిల్లాస్థాయి స్వచ్ఛ విద్యాలయం పురస్కారం పొందినందుకు పాఠశాల బృందాన్ని అధికారులు కొనియాడారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్‌ను, ఉపాధ్యాయి నాదేవి, బి. నాగరాణి, బి. స్వరూప, కె. లలిత, జి. మౌనిక, వంట సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.